విలేకరులు కావలెను

చట్టం మీ చుట్టం

ప్రతి క్షణం ప్రజల పక్షం నిలబడే
చట్టం మీ చుట్టం దినపత్రికకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని జిల్లాల
వ్యాప్తంగా విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
9581419999

చట్టం మీ చుట్టం
జాతీయ తెలుగు దిన పత్రిక

## తమిళనాడు ప్రొటెం స్పీకర్‌గా ఎం.వి. కరుప్పయ్య నియామకం




తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ఆరంభమైంది. తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాతి రోజే అసెంబ్లీ కార్యకలాపాలు వేగవంతమయ్యాయి. ఇందులో భాగంగా టీవీకే ఎమ్మెల్యే ఎం.వి. కరుప్పయ్యను అసెంబ్లీ ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

**అన్నాడీఎంకే నుండి టీవీకే వైపు..**

ఎం.వి. కరుప్పయ్య గతంలో అన్నాడీఎంకే పార్టీలో కీలక నేతగా పనిచేశారు. అయితే ఆ పార్టీలో ప్రాధాన్యత తగ్గడంతో, ఈ ఏడాది ప్రారంభంలోనే ఆయన విజయ్ స్థాపించిన టీవీకేలో చేరారు. సీనియర్ నేతగా ఆయనకున్న అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, సభను నడిపించే బాధ్యతను ఆయనకు అప్పగించారు.

సంపుటి : 14 ● సంచిక : 118 Simultaneously Published from Kurnool AP &TS, Bengaluru, Mumbai, Chennai, Kerala, Patna, Kolkata & Delhi సోమవారం 11 మే 2026 ● పేజీలు : 8 ● వెల 2/-

## అమెరికా VS భారత్ రియల్ ఎస్టేట్.. ఎక్కడ లాభం ఎక్కువ?



భారత్, అమెరికా రియల్ ఎస్టేట్ మార్కెట్లు పూర్తిగా భిన్నమైన పెట్టుబడి అవకాశాలను అందిస్తున్నాయి. ఒకవైపు భారత్‌లో ఆస్తి విలువ పెరుగుదలపై పెట్టుబడిదారులు ఆశలు పెట్టుకుంటే, మరోవైపు అమెరికాలో స్థిరమైన అద్దె ఆదాయం ప్రధాన ఆకర్షణగా మారుతోంది. అందుకే ఎన్నారైలు తమ ఆర్థిక లక్ష్యాలను బట్టి ఈ రెండు దేశాల మార్కెట్లను ఎంపిక చేసుకుంటున్నారు.

**అద్దె రాబడిలో భారీ తేడా**

అమెరికాలో రెసిడెన్షియల్ ప్రాపర్టీలపై ఏటా 6 శాతం నుంచి 12 శాతం వరకు అద్దె ఆదాయం లభిస్తోంది. కానీ భారత్‌లో మాత్రం అద్దె రాబడి కేవలం 2 నుంచి 3 శాతం మధ్యే పరిమితమవుతోంది. దీంతో నెలవారీ స్థిరమైన ఆదాయం కోరుకునే వారు అమెరికా మార్కెట్‌పై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు.

**భారత్‌లో ఆస్తి విలువ పెరుగుదల**

భారత్‌లో పెట్టుబడిదారులు ప్రధానంగా భవిష్యత్తులో ఆస్తి ధరలు భారీగా పెరుగుతాయనే అంచనాతో ఇళ్లను కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా ముంబై, బెంగళూరు, గురుగ్రామ్ వంటి నగరాల్లో ప్రీమియం గృహాల ధరలు కోట్లలో పెరుగుతున్నాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు భారత్‌ను అనుకూల మార్కెట్‌గా భావిస్తున్నారు.

**మార్కెట్ నిర్మాణంలో తేడాలు**

అమెరికా రియల్ ఎస్టేట్ మార్కెట్ పారదర్శకంగా, నియంత్రణ పరంగా స్థిరంగా ఉంటుంది. తక్కువ వడ్డీ రేట్లతో రుణాలు కూడా సులభంగా లభిస్తాయి. భారత్‌లో

మిగతా 2వ పేజీలో..

# విజయ్ అను నేను..

- తమిళనాడు సిఎంగా ప్రమాణ స్వీకారం
- తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం
- రాహుల్ గాంధీ, పలువురు ప్రముఖులు హాజరు
- ఉచిత విద్యుత్‌కు తొలి సంతకం




చెన్నై (చట్టం):: తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా తమిళ వ్రెటి కజగం (టివికె) అధినేత జోసెఫ్ విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. చెన్నైలోని జవహరలాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో ఈ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఆదివారం ఉదయం పది గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్.. విజయ్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. విజయ్ ప్రమాణస్వీకారాన్ని మొదలు పెట్టగానే ఆయన అభిమానులు, టివికె కార్యకర్తలు, మద్దతుదారులు ఒక్కసారిగా కేరింతలు, చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విజయ్‌తో పాటు తొమ్మిది మంది ఎమ్మెల్యేలు కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, విజయ్ తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. టివికె కార్యకర్తలు, విజయ్ అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి తరలి రావడంతో ఇండోర్ స్టేడియంలో పండుగ వాతావరణం కనిపించింది.

**ఉచిత విద్యుత్ ఫైలుపై తొలి సంతకం**

సిఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత విజయ్ మూడు ముఖ్యమైన ఫైళ్లపై సంతకం చేశారు. ఉచిత విద్యుత్ ఫైల్‌పై మొదటి సంతకం చేశారు. ఈ మేరకు ఇళ్లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందనుంది. యాంటీ డ్రగ్ టాస్క్‌ఫోర్స్, మహిళల రక్ష?ణకు 'సింగప్పన్' ర్యాపిడ్ రెస్పాన్స్ ఫోర్స్ ఫైళ్లపై కూడా విజయ్ సంతకాలు పెట్టారు. ఈ సందర్భంగా విజయ్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.

**గుర్తుంచుకోండి.. ఒక్క పైసా తినను**

విజయ్ తన ప్రసంగంలో పలు కీలక విషయాలను ప్రస్తావించారు. తమిళనాడులో ప్రజాప్రభుత్వం వచ్చిందని చెప్పారు. సామాజిక, లౌకిక, న్యాయశకం మొదలైందని తెలిపారు. డైరెక్టర్ కుమారుడు నేడు సిఎం అయ్యాడనీ, తాను ఎన్నో కష్టాలు అధిగమించి ఈ స్థాయికి వచ్చానని విజయ్ చెప్పారు. తనను ఎంతో మంది ఎన్నో రకాలుగా ఇబ్బంది పెట్టారనీ, హామీల అమలుకు కొంత సమయం ఇవ్వాలని విజయ్ ఈ సందర్భంగా కోరారు. "గుర్తుంచుకోండి.. విజయ్ ఒక్క పైసా కూడా ప్రభుత్వ సొమ్ము తినడు. నాకు ఆ అవసరం లేదు. నేను తప్పు చేయను. నా చుట్టూ ఉన్నవారిని చేయనివ్వను" అని అన్నారు. విద్యార్థుల కోసం విజయ్ మామ అన్నీ మంచి పనులే చేస్తాడని ఆయన హామీ ఇచ్చారు. ఒక్కటే పవర్ సెంటర్ అని, అది విజయ్ అని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**ప్రధాని సహా పలువురు శుభాకాంక్షలు**

తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన టివికె అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్ కు ప్రధాని నరేంద్రమోడీసహా పలువురు నేతలు అభినందనలు తెలిపారు. విజయ్ పరిపాలన అద్భుతంగా సాగాలని, కేంద్ర ప్రబుత్వం తరపున పూర్తిస్థాయి సహకారాన్ని అందిస్తామని ఎక్స్ లో పేర్కొన్నారు.

**సిపిఎం అభినందనలు**

సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ బేబి ఆదివారం ఎక్స్ వేదికగా సిఎం విజయ్ కు అభినందనలు తెలిపారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తమిళగ వెట్రి కజగం (టివికె) అధ్యక్షుడు తిరు సి. జోసెఫ్ విజయ్ కు అభినందనలు. లౌకికవాదం, ప్రజా సంక్షేమం, సమాఖ్యవాదం, సామాజిక న్యాయం సూత్రాలను నిలబెడుతుందని, తమిళనాడు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని ఆశిస్తూ.. మీకు, మీ ప్రభుత్వానికి శుభాకాంక్షలు " అని పేర్కొన్నారు.

**ప్రారంభంలో 'తమిళ మాతృవందనం' సాంప్రదాయం కొనసాగుతుంది: మంత్రి ఆధవ్ అర్జున**

తమిళనాడులో, 'తమిళ తాయ్ వాళ్తు'ను మూడవ గీతంగా ఆలపించడం టివికె నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాదని మంత్రి అధవ్ అర్జున్ పేర్కొన్నారు. ప్రారంభంలో తమిళ తాయ్ వాళ్తు పాడాలని గవర్నర్ కార్యాలయాన్ని కోరామని, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఒక కొత్త సర్క్యులర్ ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత గవర్నర్‌పై

మిగతా 2వ పేజీలో..

## ఏపీలో రాబోయే 48 గంటల్లో వర్షాలు!



(చట్టం):ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే రెండు రోజుల్లో వాతావరణం గణనీయంగా మారబోతోంది. నైరుతి బంగాళాఖాతంలో రాబోయే 48 గంటల్లో ఒక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఈ అల్పపీడన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణం చల్లబడటంతో పాటు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో

మిగతా 2వ పేజీలో..

## చంద్రబాబు ఇంటికి వెళ్లిన మోదీ.. గంటపాటు కీలక చర్చలు



(చట్టం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. జూబ్లీహిల్స్‌లోని చంద్రబాబు నివాసానికి చేరుకున్న ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ సాదర స్వాగతం పలికారు.

**గంటపాటు కీలక చర్చలు**

దాదాపు గంటసేపు సాగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు సమాచారం. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వ పనితీరు, తాజా రాజకీయ పరిస్థితులు, కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నట్లు తెలుస్తోంది

తెలంగాణ రాజకీయాలపై చర్చ

తెలంగాణలో ఇటీవల చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలపై కూడా ఈ భేటీలో చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజకీయాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది.

**పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన మోదీ**


చంద్రబాబు నివాసానికి వెళ్లే ముందు ప్రధాని మోదీ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

**సింధు ఆసుపత్రి ప్రారంభం**

హైదరాబాద్ పర్యటనలో భాగంగా గచ్చిబౌలిలో నిర్మించిన సింధు ఆసుపత్రిని కూడా ప్రధాని మోదీ

మిగతా 2వ పేజీలో..

## తిరుచ్చి ఈస్ట్‌కు విజయ్ రాజీనామా.. పెరంబూర్ ఎమ్మెల్యేగా కొనసాగింపు



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన టీవీకే అధినేత విజయ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన రెండు స్థానాల్లో ఒకటైన తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గానికి ఆయన అధికారికంగా రాజీనామా చేశారు. ఇకపై పెరంబూర్ ఎమ్మెల్యేగానే కొనసాగనున్నట్లు తమిళనాడు అసెంబ్లీ సచివాలయం ప్రకటించింది.

ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసి రెండింట్లోనూ ఘన విజయం సాధించారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఒక అభ్యర్థి రెండు స్థానాల్లో గెలిస్తే తప్పనిసరిగా ఒక స్థానాన్ని వదులుకోవాలి. ఈ నేపథ్యంలో విజయ్ తిరుచ్చి ఈస్ట్ స్థానాన్ని ఖాళీ చేశారు. దీంతో త్వరలోనే తిరుచ్చి ఈస్ట్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీవీకే ఈ స్థానం నుంచి ఎవరిని బరిలోకి దింపుతుందన్న దానిపై ఇప్పటికే రాజకీయ చర్చలు మొదలయ్యాయి.

తమిళనాడు రాజకీయాల్లో రెండు స్థానాల్లో పోటీ చేసి గెలిచిన ప్రముఖ నేతల జాబితాలో విజయ్ కూడా చేరారు. గతంలో అన్నాడీఎంకే అధినేత్రి జయలలిత కూడా రెండు స్థానాల్లో గెలిచిన విషయం తెలిసిందే. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇలాంటి ఉదాహరణలు ఉన్నాయి. 2019 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ

మిగతా 2వ పేజీలో..

## విజయ్ తొలి ప్రసంగంపై డీఎంకే సీరియస్




తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే, విజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ప్రభుత్వం వద్ద నిధులు లేవని, గత ప్రభుత్వం అప్పులు మిగిల్చిందని విజయ్ చేసిన ఆరోపణలపై డీఎంకే అధినేత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు.

**ఖజానా ఖాళీ అనడం సరికాదు: డీఎంకే కౌంటర్**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై విజయ్ చేసిన వ్యాఖ్యలను డీఎంకే తప్పుబట్టింది. "రాష్ట్రానికి కావాల్సిన నిధులు ఖజానాలో ఉన్నాయి. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు మిగిల్చిందని చెప్పడం అవాస్తవం. ఫిబ్రవరి బడ్జెట్‌లోనే ఆర్థిక స్థితిగతులపై మేము స్పష్టమైన

మిగతా 2వ పేజీలో..

## తెలంగాణ మోడల్‌కు సహకరించండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



(చట్టం): హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ఆయన హిందీలో ప్రసంగిస్తూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కేంద్రంతో కలిసి పనిచేస్తామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చెప్పినట్లుగా.. ప్రధాని తన 'పెద్ద మనసు'తో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

వికసిత్ భారత్ 2047లో తెలంగాణ భాగస్వామ్యం

"ఇది అభివృద్ధి ఉత్సవం. కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం కాదు. జాతీయ భద్రత, జాతీయ అభివృద్ధే మనకు అత్యధిక ప్రాధాన్యం. ముందు భారత దేశం, తర్వాత ప్రజలు, ఆ తర్వాతే పార్టీ అనేది స్పష్టం. ఆ స్ఫూర్తితోనే దేశ నిర్మాణానికి ప్రధానమంత్రి మోదీ వికసిత్ భారత్ 2047ను ప్రకటించినప్పుడు, మేము భాగస్వాములయ్యాం. తెలంగాణ రైజింగ్ కు మీరు పూర్తి సహకారం అందిస్తారనే విశ్వాసం మాకు ఉంది. తెలంగాణను దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు మేం ప్రయత్నిస్తున్నాం. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్, రైల్వే ప్రాజెక్టులు ప్రారంభించేందుకు మోదీ వచ్చారు" అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్

మిగతా 2వ పేజీలో..

## సీఎంగా రెండోసారి హిమంత్ బిశ్వశర్మ



(చట్టం): అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించిన బీజేపీ కూటమి, తమ నాయకుడిగా హిమంత్ బిశ్వశర్మను ఏకగ్రీవంగా ఎన్నుకుంది. దీంతో ఆయన వరుసగా రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది.

ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు అస్సాంలో బీజేపీ పట్టును మరోసారి నిరూపించాయి: హ్యాట్రిక్

మిగతా 2వ పేజీలో..

# తమిళనాట భేతాళ ప్రశ్నలు ?

తమిళనాట ప్రతిష్ఠంభనకు చిన్న పార్టీలు ఆడుతున్న పెద్ద డ్రామాలు కలుషిత రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. లెఫ్ట్ పార్టీలు, ముస్లిం పార్టీ సహా ఇతర చిన్న పార్టీలు ఒకటి అరా సీటు సంపాదించినా బేరాలాడుతున్న తీరు వల్ల తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుకు ఆటంకాలు వస్తున్నాయి. ఈ క్రమంలో తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. టీవీకేకు ఏఎంఎంకే మద్దతు ఇచ్చినట్లు వస్తున్న వార్తలను ఆ పార్టీ అధినేత దినకరన్ తోసిపుచ్చారు. తమ ఎమ్మెల్యే మద్దతిస్తున్నారని పేర్కొంటూ గవర్నర్‌కు టీవీకే నేతలు జిరాక్స్ కాపీ ఇచ్చినట్లు తెలుస్తోందన్నారు. అయితే, అసలైన లేఖ ఎక్కడుందో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. అది లభిస్తేనే వాస్తవాలు బయటపడతా యన్నారు. లేఖపై తాను సంతకం చేస్తున్నట్లు టీవీకే విడుదల చేసిన వీడియోపై ఏఎంఎంకే ఎమ్మెల్యే కామరాజ్ స్పందిస్తూ.. అది కృత్రిమ మేధ ఆధారిత వీడియో అని ఆరోపించారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమంటూ టీవీకే అధినేత విజయ్ వరుసగా గవర్నర్‌ను కలుస్తుండటంపై డీఎంకే విమర్శలు గుప్పించింది. గవర్నర్‌ను సంప్రదించడానికి ముందే ఇతర పార్టీల మద్దతును కూడగట్టుకోవాలని సూచించింది. ఎమ్మెల్యేల మద్దతు లేకుండా గవర్నర్‌కు లేఖ ఎందుకు ఇవ్వడమని ప్రశ్నించింది. రాష్ట్రంలో నెలకొన్న అసాధారణ రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో.. అతిపెద్ద పార్టీగా అవతరించిన విజయ్ నేతృత్వంలోని టీవీకేను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించా లని పీఎంకే వ్యవస్థాపకుడు రామదాస్ పేర్కొన్నారు. ప్రజాతీర్పును ప్రతిఒక్కరూ గౌరవించాల్సిందే నన్నారు. ప్రభుత్వ ఏర్పాటు పక్రియలో జాప్యం చేయొద్దని.. వెంటనే దీనిని పూర్తిచేయాలంటూ ఓ ప్రకటన విడుదల చేశారు. అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ మెజార్టీ లేక ప్రభుత్వ ఏర్పాటులో ఇబ్బందులు పడుతున్న విజయ్.. త్వరలో వీసీకే చీఫ్‌ను కలవనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈసందర్భంగా తమకు మద్దతు ఇవ్వాలని కోరనున్నట్లు తెలిసింది. ప్రజా తీర్పును వమ్ము చేసేలా చిన్న పార్టీలు దోబూచులాడు తున్నాయి. మద్దతుకు ఓకే చెప్పి గవర్నర్‌కు లేఖలు అందించడంలో వెనక్కి తగ్గాయి. దీంతో మెజార్టీ విషయంలో గవర్నర్ సంతృప్తి చెందక పోవడంతో ప్రభుత్వ ఏర్పాటు ప్రక్రియలో ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. 234 స్థానాలున్న అసెంబ్లీలో 108 స్థానాల్లో విజయ దుందుభి మోగించింది. అధికారం పొందడానికి అవసరమైన మేజిక్ ఫిగర్ కు కేవలం పదకొండు స్థానాలు తక్కువ. ఇటువంటి పరిస్థితిలో అసెంబ్లీలో అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ నేతను ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయించడం అన్నది కేవలం ఆనవాయితీ మాత్రమే. గతంలో అటల్ బిహారి వాజ్‌పేయి నాయకత్వంలోని బిజెపికి నాటి రాష్ట్రపతి అటువంటి అవకాశం ఇవ్వడం 13 రోజుల్లో మెజారిటీ రుజువు చేసుకోలేక వాజ్‌పేయి రాజీనామా చేసిన విషయం అందరికీ తెలిసిందే! దేశంలోనూ వివిధ రాష్ట్రాల్లోనూ ఇటువంటి దృష్టాంతాలెన్నో జరిగాయి. అయితే ప్రమాణానాఇకి ముందు మద్దతు లేఖలతో సం÷-యా బలం తెలుసుకోవడం గవర్నర్ విధి. దీనిని ఎవ్వరూ తప్పు పట్టాల్సిన పనిలేదు. తమిళనాడు ప్రజలు విజయ్ నాయకత్వంలోని టివికె పార్టీకి మె.ఆర్టీ సీట్లు కట్టబెట్టారు. ఫలితాలు వచ్చిన మరునాడే అతి పెద్ద పార్టీగా వచ్చిన తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని విజయ్ చేసిన విజ్ఞప్తిని గవర్నర్ ఆహ్వానిస్తూనే మద్దతు లేఖలు కోరారు. అయితే విజయ్ కూడా ఈ విషయంలో కొంత డ్రామాలు ఆడుతున్నట్లుగా ఉంది. అయిదు సీట్లున్న కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉన్నప్పటికీ మెజారిటీకి అవసరమైన మద్దతు మాత్రం చూపడం లేదు. తమిళ ప్రజా తీర్పును అమలు చేయడానికి తమిళనాట గందరగోళం సృష్టించాలని తమిళ పార్టీలే యత్నిస్తున్నాయి. వామపక్షాలు బేషరతు నిర్ణయం తీసుకొని టివికె ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు ప్రకటించాయి. విసికె మద్దతు లేఖ ఇస్తే మేజిక్ ఫిగర్ చేరుకోవడం సులువవుతుంది. ఈ క్రమంలో తమిళనాడులో నూతన ప్రభుత్వం ఏర్పాటుపై ఇంకా ప్రతిష్టంభన వీడలేదు. విజయ్ నేతృత్వంలోని టీవీకే అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ.. ప్రభుత్వ ఏర్పాటుకు సతమతమవుతోంది. చిన్న పార్టీల మద్దతు ఉందని చెబుతూ మూడు రోజుల్లో మూడుసార్లు గవర్నర్‌ను కలిసినా.. ప్రభుత్వ ఏర్పాటుకు ఆ రాష్ట్ర లోక్‌భవన్ నుంచి పిలుపు రాకపోవడం తమిళ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠగా మారింది. ఇదంతా కేవలం మద్దతు ఇస్తున్న పార్టీల లేఖలు సమకూర్చడంలో చేస్తున్న జాప్యంగానే చయేడాలి.

## తిరుచ్చి ఈస్ట్‌కు విజయ్ రాజీనామా.. పెరంబూర్ ఎమ్మెల్యేగా కొనసాగింపు

మొదటి పేజి తరువాయి..

ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భీమవరం, గాజువాక నుంచి పోటీ చేసినప్పటికీ రెండుచోట్లా ఓడిపోయారు.

అలాగే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి పోటీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా కొడంగల్, కామారెడ్డి నుంచి బరిలో దిగారు. అయితే కామారెడ్డిలో వీరిద్దరినీ ఓడించి బీజేపీ నేత వెంకటరమణారెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం తమిళనాడు సీఎంగా బాధ్యతలు చేపట్టిన విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## సీఎంగా రెండోసారి హిమంత్ బిశ్వశర్మ

మొదటి పేజి తరువాయి..

విజయం: అస్సాంలో బీజేపీ వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చి రికార్డు సృష్టించింది.

భారీ మెజారిటీ: మొత్తం 126 అసెంబ్లీ స్థానాలకు గాను, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ఏకంగా 102 స్థానాలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది.

ప్రమాణ స్వీకారం: మే 12న గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య సమక్షంలో హిమంత్ బిశ్వశర్మ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

హిమంత్ బిశ్వశర్మ మార్క్ పాలిటిక్స్

ఈ అఖండ విజయంలో హిమంత్ బిశ్వశర్మ కీలక భూమిక పోషించారు. పార్టీ వ్యూహకర్తగా, ప్రజాకర్షక నాయకుడిగా ఆయన అందించిన నాయకత్వం కూటమిని విజయతీరాలకు చేర్చింది. శాసనసభ్యుల పక్ష నాయకుడిగా ఆయన ఎన్నిక కావడంతో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. "ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అస్సాం అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తాం." --- హిమంత్ బిశ్వశర్మ

## అమెరికా VS భారత్ రియల్ ఎస్టేట్.. ఎక్కడ లాభం ఎక్కువ?

మొదటి పేజి తరువాయి..

మాత్రం కొన్ని ప్రాంతాల్లో ఆస్తి వివాదాలు, చట్టపరమైన సమస్యలు పెట్టుబడిదారులకు సవాళ్లుగా మారుతున్నాయి. అదనంగా హోం లోన్ వడ్డీ రేట్లు కూడా ఎక్కువగా ఉంటాయి.

పెట్టుబడి ధోరణులు మారుతున్నాయి

అమెరికాలో పెట్టుబడిదారులు తక్కువ డౌన్ పేమెంట్‌తో ఇళ్లను కొనుగోలు చేసి అద్దె ద్వారా డాలర్లలో ఆదాయం పొందేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. భారత్‌లో మాత్రం సొంత దేశంలో ఆస్తి ఉండాలనే భావోద్వేగం కూడా పెట్టుబడులపై ప్రభావం చూపుతోంది.

### ఏ మార్కెట్ ఎవరికి మంచిది?

స్థిరమైన అద్దె ఆదాయం, డాలర్లలో సంపాదన కోరుకునే వారికి అమెరికా రియల్ ఎస్టేట్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది. అదే సమయంలో దీర్ఘకాలంలో ఆస్తి విలువ పెరుగుదల, కుటుంబ అవసరాలు, భావోద్వేగ అనుబంధం కోరుకునే వారికి భారత్ మార్కెట్ మెరుగైన ఎంపికగా నిలుస్తోంది.

## తెలంగాణ మోడల్‌కు సహకరించండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి..

సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# హిందూ ధర్మంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే కేంద్ర సహాయమంత్రి పదవికి బండి సంజయ్ రాజీనామా చేయాలి

- బేటి బచావో అనేది పేపర్ ప్రకటనల వరకేనా ?
- ఆచరణలో వుండాదా
- లేక BJP నాయకులకు మినాహాయిశీపునా ?
- కొంకటి శేఖర్ BRS నాయకులూ



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10,( చట్టం బ్యూరో)** : ఈరోజు చొప్పదండి అసెంబ్లీ బోయినపల్లి మండలంలో దీ=ా నాయకులూ కొంకటి శేఖర్ మాట్లాడుతూ దేశ వ్యాపంగా సంచాలనశీ అయినా బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ కేసు .17 సంవత్సరాల బాలికపై ఆల్కహాల్ తాగించి అత్యాచారం!? సిగ్గుచేటు అని అన్నారు

మొయినాబాద్ ఫామ్ హౌజ్ తో పాటు

మరో రెండు ప్రాంతాల్లో జరిగినట్టు

సమాచారం!

రెండు సార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిన బాలిక

నిన్న అర్ధరాత్రి పేట్ బషీరాబాద్

పోలీస్ స్టేషన్ లో 6 గంటల హైడ్రామా!

దేశ వ్యాపంగా కలవర పెడుతుంది

ఎన్ని రోజులు అయినా పోలీసులపై ఒత్తడి తెచ్చిన కేసు ఫైలు చేయని పోలిసు యత్రాంగం

మొత్తానికి కంప్లైంట్ తీసుకున్న పోలీసులు, ఇంకా నమోదుకాని ఖీ×= కారణం కేంద్ర మంత్రి కావడం పోలీసుల పై ఒత్తడి ఉశీడటమే బలమైన కారణం

ఖీ×= కాకుండా బండి సంజయ్ విశ్వప్రయత్నం

కేసు పెట్టకపోతే

కోర్టుకు వెళ్తామంటున్న బాలిక తల్లితండ్రులు ఒత్తిడి మెరకు కంప్లైన్ట్ తీసుకున్నారు కానీ కేసు చేయకపోవడం దారుణం అని అన్నారు

కేంద్ర మంత్రి కొడుకైతే పోక్సో కేసు పెట్టరా!?

FIR నమోదు చేయరా?

కాంగ్రెస్ ప్రభుత్వం

బీజేపీ మంత్రిని కాపాడుతోందా!?

గతంలో ఉత్తరప్రదేశ్ లో కూడా

సంజయ్ కొడుకుపై కేసులు నమోదైనట్టు ఆరోపణలు

అప్పట్లో మహీంద్రా యూనివర్సిటీలో

తోటి విద్యార్థిపై

దాడి చేసింది కూడా బండి కొడుకే!

సామాన్యుడి మీద

పోక్సో కేసు నమోదైతే గంటల్లో

అరెస్టు చేసే పోలీసులు,

ఒక మంత్రి కొడుకు విషయంలో మాత్రం విచారణ జరగాలి,బాధితురాలి స్టేట్‌మెంట్ తీసుకోవాలి అంటూ కాలయాపన చేయడం ఎందుకు?

ఎందుకంటే.. కేసు పెట్టింది

ఒక సామాన్యురాలు, నిందితుడు

ఒక కేంద్ర మంత్రి కుమారుడు.కాబట్టి అంటే సామాన్యుడి ఒక న్యాయం సశీపన్నుడికి ఒక న్యాయామా ఈరోజు హైదరాబాద్ కి వస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడీ గారూ ఆలోచన చేయాలి బేటి బచావో అనే నినాదము కేవలం పేపర్ ప్రకటన వరకేనా అని ఆలోచన చేసి బండి సంజయ్ మంత్రి పదవి నుండి బర్రఫ్ చేయాలి అని డిమాండ్ చేసారు.దీవ్రూ పార్టీలో వున్నా మహిళా నాయకురాళ్ళు ఇప్పటికైనా కళ్లు తెరవండి ఒక తోటి మహిళాగా ఒక భారతమాత బిడ్డకు అన్యాయం జరుగుతుంది దీన్ని ఖండిచాకపోతే హిందూ ధర్మాన్ని వ్యతిరేకిశీచని వాళ్ళు అవుతారు బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు మీరు మద్దతుగా నిలవండి అని పిలుపునిచ్చారు

ఇ కార్యక్రమంలో BRS నాయుకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి కన్నం సాగర్ బత్తిని హరీష్ గౌడ్ పేరుక మహేష్ .కుర్మా శ్రీనివాస్ వెంకటేష్ లు ఉన్నారు.

# ఏపీలో రాబోయే 48 గంటల్లో వర్షాలు!

మొదటి పేజి తరువాయి..

గాలుల తీవ్రత పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

### పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు

అల్పపీడన ప్రభావం వల్ల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడవచ్చు. అలాగే కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు మరియు తిరుపతి జిల్లాల్లో కూడా వాతావరణం మేఘావృతమై తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షం కురిసే సమయంలో పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండవద్దని అధికారులు హెచ్చరించారు.

### రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు వర్ష సూచన

తేలికపాటి వర్షాలు కురిసే జిల్లాలే కాకుండా, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. అల్పపీడనం మరింత బలపడే కొద్దీ వర్షాల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల వేసవి తాపం నుంచి ప్రజలకు కొంత ఉపశమనం లభించవచ్చని భావిస్తున్నారు. విపత్తుల నిర్వహణ సంస్థ ఎప్పటికప్పుడు వాతావరణ మార్పులను పర్యవేక్షిస్తూ జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తోంది. పొలాల్లో పనిచేసే రైతులు, పశువుల కాపరులు పిడుగుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వర్షం పడే సమయంలో చెట్ల కింద ఆశ్రయం పొందవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# నూతన గ్రామపంచాయతీ ట్రిబ్యునల్ బోర్డు వార్డు సభ్యుల సమస్యలపై దృష్టి సారించాలి

**తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10,( చట్టం బ్యూరో )** : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యుల సమస్యలను తెలంగాణ రాష్ట్ర నూతన గ్రామ పంచాయతీ ట్రిబ్యునల్ బోర్డు దృష్టి సారించాలని కరీంనగర్ జిల్లా కేంద్రంలో వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ పరిధిలలో గ్రామాభివృద్ధికి నిరంతరం విశేషంగా కృషి చేస్తున్న వార్డు సభ్యుల సమస్యలపై ప్రత్యేక రూపకల్పన నిర్వహించాలని ప్రభుత్వాన్ని నూతన ట్రిబ్యునల్ బోర్డును కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వార్డు సభ్యులకు ఎటువంటి వేతనాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వ్యక్తిగతంగా వారు అనేక రకాల ఖర్చులు భరిస్తూ ముందుకు వెళుతున్నారని వారి సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో నాలుగు రాష్ట్రాలలో కనీస వేతనం అమలవుతుంది అని దానిని మన రాష్ట్రంలో కూడా అమలు చేసి వార్డు సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర గౌరవ సలహాదారు గడప కోటేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుముల నవీన్ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధులు దొబ్బటి శ్రీకాంత్ , నాగుల సాంబయ్య గౌడ్ ,, రాష్ట్ర కార్యదర్శి చంద్రగిరి వెంకటేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మూల కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వరుస సెలవులు రావడంతో యాదాద్రికి పోటెత్తిన భక్తులు



యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శనం కోసం భక్తులు భారీగా తరలివస్తున్నారు. వేసవి సెలవులతో పాటు వరుసగా సెలవు రోజులు రావడంతో ఆలయ పరిసరాలన్నీ జనసందోహంగా మారాయి. స్వామివారిని దర్శించుకోవడానికి వేలాది మంది భక్తులు కొండపైకి చేరుకుంటున్నారు. ఆలయ మాడ వీధులు భక్తుల రాకతో నిండిపోయాయి.

క్యూలైన్లలో భక్తుల ఎదురుచూపులు

రద్దీ పెరగడంతో ధర్మదర్శనం క్యూలైన్లు పూర్తిగా నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి గంటల కొద్దీ సమయం పడుతోంది. ప్రసాద విక్రయశాలలు, కల్యాణకట్ట, పుష్కరిణి ప్రాంతాల్లో ఎక్కడ చూసినా భక్తులే కనిపిస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

### వాహనాలతో నిండిన ఘాట్ రోడ్లు

యాదాద్రి కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డులో వాహనాలు బారులు తీరాయి. పార్కింగ్ స్థలాలు వాహనాలతో కిక్కిరిసిపోయాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తున్నారు. వ్రత మండపాలు, విశ్రాంతి గదులు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.

## విజయ్ అను నేను..




మొదటి పేజి తరువాయి..

ఉందని తమకు తెలియజేశారని తెలిపారు. అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ తాయ్ వాళ్తు' (తమిళ మాతృ వందనం), చివరలో జాతీయ గీతం ఆలపించే సంప్రదాయాన్ని కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందని తమిళనాడు మంత్రి ఆధవ్ అర్జున ఆదివారం ఎక్స్ లో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో... మొదట 'వందేమాతరం', ఆ తర్వాత జాతీయ గీతం, చివరగా 'తమిళ తాయ్ వాళు' ఆలపించిన నేపథ్యంలో మంత్రి ఆధవ్ అర్జున ఈ ప్రకటన చేశారు.

### టీవీకే మంత్రులు :

ఎన్. ఆనంద్ (టి. నగర్ నియోజకవర్గం)
ఆధవ్ అర్జున (విల్లివాక్కం)
కె.జి. అరుణ్‌రాజ్ (తిరుచెంగోడు)
కె.ఎ. సెంగోట్టయన్ (గోబిచెట్టిపాళయం)
పి. వెంకటరమణన్ (మైలాపూర్)
సి.టి.ఆర్. నిర్మల్‌కుమార్ (తిరుప్పరంకుంద్రం)
ఎ. రాజ్మోహన్ (ఎగ్మోర్)
టి.కె. ప్రభు (కరైకుడి)
ఎస్. కీర్తన (శివకాశి)

## చంద్రబాబు ఇంటికి వెళ్లిన మోదీ.. గంటపాటు కీలక చర్చలు

మొదటి పేజి తరువాయి..

ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణంలోని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆసుపత్రి సదుపాయాలను పరిశీలించారు.

### రాజకీయంగా ప్రాధాన్యత

ప్రధాని మోదీ, చంద్రబాబు భేటీ తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. ముఖ్యంగా కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది

## విజయ్ తొలి ప్రసంగంపై డీఎంకే సీరియస్

మొదటి పేజి తరువాయి..

వివరణ ఇచ్చాం. వాస్తవాలు తెలిసిన తర్వాతే ప్రజలకు రకరకాల హామీలు ఇచ్చారు, ఇప్పుడు నిధులు లేవనడం విడ్డూరంగా ఉంది" అని డీఎంకే నేత పేర్కొన్నారు.

### పాలనా సామర్థ్యం ముఖ్యం.. హామీలు నెరవేర్చండి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేసినప్పటికీ.. కరోనా, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా ఎదుర్కొని, ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని డీఎంకే గుర్తు చేసింది. "ప్రజలకు కావాల్సింది పరిపాలించే సామర్థ్యం మాత్రమే. ఓటేసిన ప్రజలను మోసం చేయకండి. ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలో త్వరలోనే మెళకువలు నేర్చుకుంటారని ఆశిస్తున్నాం" అంటూ విజయ్‌కు హితవు పలికారు.

# కుమారుడిపై వచ్చిన ఆరోపణలపై బండి సంజయ్ ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించాలి..

- కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించాలి..
- ప్రధాని నరేంద్ర మోడీకి రాజీనామా సమర్పించాలి..
- కుమారుడికి క్లిన్ చిట్ వచ్చి.. తన
- ప్రమేయం లేదని నిరూపణ అయ్యే
- మంత్రి పదవికి దూరంగా ఉంటానని ప్రజలకు చెప్పాలి..
- తన కుమారుడిని స్వయంగా పోలీసుల ముందు హాజరు పరచాలి..
- జడ్జి ముందు సిఆర్పిసి 164 ప్రకారం స్టేట్మెంట్ ఇప్పించాలి..
- నైతిక విలువలు మహిళ గౌరవం సనాతన ధర్మం నిబద్ధత కలిగి ఉంటే బండి సంజయ్ ఇవి ఆచరించాలి..



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10 ,(చట్టం బ్యూరో) :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్..

బండి సంజయ్ గారు కొడుకు పై వచ్చిన ఆరోపణల వ్యవహారంలో నిజంగా నైతిక విలువలు, మహిళ గౌరవం, సనాతన ధర్మం పట్ల నిబద్ధత కలిగి ఉంటే వెంటనే తాను లేవనెత్తుతున్న అంశాలను ఆచరించి నిబద్ధతను చాటుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కొన్ని ప్రశ్నలు సంధించారు.. వాటికి సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు.

ఆదివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలిక విషయంలో కుమారుడు వ్యవహరించిన తీరుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో బండి సంజయ్ కేంద్ర మంత్రిగా తన పదవికి వెంటనే రాజీనామా చేస్తున్నానని ప్రకటించాలని సవాల్ విసిరారు.

తన కుమారుడికి క్లీన్ చిట్ వచ్చి, తన ప్రమేయం లేదని పూర్తిగా ఈరూపణ అయ్యే వరకు మంత్రి పదవికి దూరంగా ఉంటానని దేశ ప్రజలకు చెప్పాలనీ డిమాండ్ చేశారు. తన కుమారుడిని స్వయంగా పోలీసుల ముందు హాజరు పరచాలనీ, "ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా, పక్షపాతం లేకుండా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయండి" అని పోలీసులను కోరాలనీ సూచించారు. తన కుమారుడితో మేజిస్ట్రేట్ ముందు జతీూజ 164 ప్రకారం స్టేట్మెంట్ ఇప్పించాలనీ, ఎందుకంటే గతంలో ఇదే అంశంపై మరో కేసులో బండి సంజయ్ గారే 164 స్టేట్మెంట్ గురించి గొప్పగా మాట్లాడారనీ గుర్తు చేశారు. ఇప్పుడు అదే నైతిక ప్రమాణం తన కుటుంబానికి కూడా వర్తింపచేయాలని కోరారు

కుమారుడు చేసిన ఘనకార్యంపై అసలు ఏమి జరిగిందో ప్రజలకు పూర్తిగా వెల్లడించాలని సూచించారు. ప్రజలను చీకట్లో ఉంచే ప్రయత్నాలు ఆపాలనీ,

ముఖ్యమంత్రి గారిని వెంటనే ూ×ు ఏర్పాటు చేయమని కోరాలనీ రాజేందర్ రావు డిమాండ్ చేశారు సత్యం ఏదైనా సరే.అది బయటకు రావాలన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి రాజీనామా సమర్పించి, "మహిళల నమ్మకాన్ని నిలబెట్టడానికి, నిష్పక్షపాత దర్యాప్తు పూర్తయ్యే వరకు నేను పదవికి దూరంగా ఉంటాను" అని ప్రకటించాలనీ పేర్కొన్నారు ఇదే నిజమైన ధర్మం. ఇదే మహిళ గౌరవానికి ఇచ్చే విలువ. ఇదే రామరాజ్యం. అంటే ప్రజలు ఆశించే నైతికత అని తెలిపారు. లేకపోతే "దేశం కోసం ధర్మం కోసం" అనే నినాదాలు కేవలం రాజకీయ వేదికల పంచ్ డైలాగులుగానే మిగిలిపోతాయని ప్రశ్నించారు. చట్టం ప్రకారం ఇది అత్యంత తీవ్రమైన విషయం. దీన్ని తేలికగా తీసుకునే అవకాశం లేదన్నారు. ఈ సమయంలో బండి సంజయ్ గారు ప్రజలు మీ నుంచి కోపం, రాజకీయ ప్రతిస్పందన లేదా దూకుడు మాటలు ఆశించడం లేదని రాజేంద్రరావు పేర్కొన్నారు

నిజాయితీ, పారదర్శకత, నైతిక ధైర్యం, బాధ్యతాయుతమైన స్పందనను ఆశిస్తున్నారనీ అన్నారు. రాజకీయాలకు అతీతంగా... మీరు బహిరంగంగా ఉపదేశించే ధర్మాన్ని, న్యాయాన్ని ఆచరణలో చూపించే విధంగా వ్యవహరించాలని రాజేందర్ రావు సవాల్ విసిరారు. అదే ప్రజల్లో న్యాయ వ్యవస్థపై, మీరు చెప్పే విలువలపై విశ్వాసాన్ని పెంచుతుందన్నారు..

బాధిత బాలికకు న్యాయం చేస్తా.. నేను ఆమెకు అండగా ఉంటా.. తప్పు చేసినవాడు నా కొడుకే అయినా వదలను అని చెప్పే ధైర్యం మీకు ఉందా?" అని ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై ఒక ప్రజాప్రతినిధిగా, కేంద్ర మంత్రిగా వెంటనే స్పందించి ప్రజలకు తన వైఖరిని స్పష్టం చేయాల్సిన బాధ్యత బండి సంజయ్‌పై ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన "బేటీ బచావో" పిలుపును విశ్వసిస్తున్నామని చెప్పే సంజయ్ దానిని ఆచరణలోనూ చూపించాల్సిన అవసరం ఉందన్నారు. బండి సంజయ్ వీటన్నింటినీ ఆచరించి నిబద్ధతను చాటుకోవాలని వెలిచాల రాజేందర్ రావు సవాల్ విసిరారు.

బండి గారి కుమారుడి వల్ల ఆ మైనర్ బాలికకు అన్యాయం జరిగిందని ప్రాథమికంగా రుజువైతే, "బేటీ బచావో" అనే నినాదానికి అనుగుణంగా తాను వ్యక్తిగతంగా ఆ బాలికకు, ఆమె తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ అండగా నిలుస్తానని రాజేంద్రరావు పేర్కొన్నారు.. వారికి ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండి చేస్తాననీ తెలిపారు. ఈ మదర్స్ డే సందర్భంగా మహిళలందరికీ తల్లులకు, అక్కా చెల్లెమ్మలకు ఇదే నా ప్రతిన అని రాజేంద్రరావు ప్రకటించారు.

# హిందూ హృదయ సామ్రాట్ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ ;

**హిందూ ధర్మ రక్షకుడిగా మంచి పేరు నేడు ఆయన జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10,( చట్టం బ్యూరో) :** హిందూ హృదయ సామ్రాట్ ప్రముఖ న్యాయవాది బెజ్జంకి శ్రీకాంత్ జన్మదిన వేడుకల సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేడుకలకు ఆయన అభిమానులు సిద్ధమవుతున్నారు..

హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడిగా అనేక సంవత్సరాలుగా హిందువుల గొంతుకగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆయన అభిమానులను సంపాదించుకున్నారు .అంతేకాకుండా బాడీ బిల్డర్ గా రాష్ట్రవ్యాప్తంగా అనేక పథకాలు సాధించి కరీంనగర్ జిల్లాకి పేరు తెచ్చిపెట్టారు.అనతి కాలంలోనే న్యాయవాదిగా తనదైన ముద్ర వేస్తూ మంచి గుర్తింపును సాధించి కరీంనగర్ జిల్లాలోనే ప్రముఖ న్యాయవాదిగా పేరు సంపాదించారు.రాష్ట్రస్థాయి బాడీ లిఫ్టింగ్ పోటీల్లో రెండుసార్లు స్వర్ణ పథకం సాధించి జాతీయ బాడీ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొని జిల్లాకి పేరు ప్రఖ్యాతలు తెచ్చాడు .కరీంనగర్ మొట్టమొదటి మిస్టర్ మోడల్ గా ఎన్నికయి చరిత్ర సృష్టించాడు.

బెజ్జంకి శ్రీకాంత్ గారు రూపురేఖలోనే కాకుండా గుణంలో కూడా శివాజీ మహారాజ్ ని పోలి ఉండడం వలన కరీంనగర్ పట్టణ ప్రజలు శివాజీ మహారాజ్ అని పిలుస్తారు.


ఎల్.ఎల్.బి లో లా ఆఫ్ కాంట్రాక్ట్స్ లో 91 మార్కులు సాధించి జాతీయ రికార్డ్ పొందారు.కరీంనగర్ బార్ అసోసియేషన్ లో నిస్వార్థ సేవకుడిగా పేరు సంపాదించి మూడుసార్లు అత్యధిక ఓట్లతో ఈసి మెంబర్గా గెలిచారు .ప్రస్తుతం స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా అత్యధిక ఓట్లు సంపాదించి గెలిచారు.ప్రతి ఏటా నిరుపేద విద్యార్థులకు నోటుబుక్స్ స్టేషన్ పంపిణీ చేస్తున్నారు. గోసేవా కేంద్రాలలో గడ్డి వితరణ చేయడంలో అందరికంటే ముందుండే మహోన్నత వ్యక్తి .ప్రతి సంవత్సరం సొంత ఖర్చులతో అనేకమైన అన్నదాన కార్యక్రమాలు వృద్ధాశ్రమలలో అనాథ శరణాలయలలో నిర్వహిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రజలు యువత విద్యార్థుల మన్ననలు పొందుతున్నారు .చెడు అలవాట్లకి యువత దూరంగా ఉండాలని ఎన్నో కౌన్సిలింగ్ సమావేశాలను నిర్వహించి చాలామందిని మంచి జాతీయవాదులుగా తీర్చిదిద్దారు.

ప్రతి సంవత్సరం యువకులకి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తూ యువతని ప్రోత్సహిస్తారు.ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహోన్నత వ్యక్తి బెజ్జంకి శ్రీకాంత్ భవిష్యత్తులో ఎన్నో లక్ష్యాలని చేరుకోవాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.

# పటాన్‌చెరులో ప్రభుత్వ నాయబ్ ఖ్వాజీ కార్యాలయం ప్రారంభం...

- పటాన్‌చెరు రామచంద్రపురం అమీన్‌పూర్ జిన్నారం మండలాలకు ప్రభుత్వ నాయబ్ ఖ్వాజీగా హాఫిజ్ మొహమ్మద్ ఇబ్రహీం నియామకం
- ఖ్వాజీ ఆఫీసులు మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో ప్రాంతీయ వక్ఫ్ బోర్డుల ఆమోదంతో పనిచేస్తాయి
- ముస్లిం వివాహాల రిజిస్ట్రేషన్ చట్టపరంగా నాయబ్ ఖ్వాజీ హాఫిజ్ మొహమ్మద్ ఇబ్రహీం ద్వారా చేయించుకోవాలి
- అధ్యక్ష ఖ్వాజీ హాజీ సయ్యద్ లతీఫ్ అలీ ఖాద్రి అధికార ప్రకటన





**పటాన్‌చెరు (చట్టం) :** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో తెలంగాణ ప్రభుత్వ నాయబ్ ఖ్వాజీ కార్యాలయం అధ్యక్ష ఖ్వాజీ హాజీ సయ్యద్ లతీఫ్ అలీ ఖాద్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు మండలాల ముస్లిం వివాహాల రిజిస్ట్రేషన్ నాయబ్ ఖ్వాజీ హాఫిజ్ మొహమ్మద్ ఇబ్రహీం ను సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలని తెలిపారు. ముస్లిం వివాహం నిఖా జరిగిన తర్వాత, ఆ వివాహాన్ని రిజిస్టర్ చేయడం చట్టపరంగా ముఖ్యమని తెలిపారు.దీనికోసం ఖాజీ కార్యాలయంలో నిఖా నామా నమోదు చేస్తారని తెలిపారు. వధూవరులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫోటోలు,ఆహ్వాన పత్రికను సమర్పించి తమ వివాహాన్ని రిజిస్టర్ చేయించుకోవాలని తెలిపారు.ఖ్వాజీ జారీ చేసిన నిఖా నామా భారత చట్టం ప్రకారం చెల్లుబాటు అయ్యే సాక్ష్యంగా పరిగణించబడుతుందని తెలిపారు. క్వాజీ కార్యాలయాలు మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలో, ప్రాంతీయ వక్ఫ్ బోర్డు ఆమోదంతో పనిచేస్తాయని, వివాహాలు ధార్మిక కార్యకలాపాల కోసం ఇది ఏర్పాటు చేయబడతాయని, ఖ్వాజీ కార్యాలయ అధికారిక గుర్తింపు కోసం తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వెబ్ సైట్ ను సంప్రదించడం మంచిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సయ్యద్ జహీర్, ఇమామ్ సహాబ్ జామ మస్జిద్ బిహెచ్ఇఎల్ మొహమ్మద్ అబ్దుల్ సత్తార్, డాక్టర్ ఫహీం, ఇస్మాయిల్, జావిద్ హుస్సేన్, ముజీబుర్ రహ్మాన్, సలీం ఖాన్, ముస్తఫా, అన్సార్, సమీర్, యూసుఫ్, వాజిద్, తదితరులు పాల్గొన్నారు.

-------

# నూతన పంటలకు రైతులు ముందుకు రావాలి ప్రభుత్వ సబ్సిడీలు పొందాలి





**వెల్గటూర్, మే 10 (చట్టం):**
జిల్లా ఉద్యాన అధికారి లత,
జగిత్యాల జిల్లా ధర్మపురి ఆదివారం రోజున ధర్మపురి మండలంలోని దోనూర్ గ్రామంలో వివిధ ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన అధికారి లత, సందర్శించడశీ జరిగింది. ఈ సందర్భంగా దోనూర్ గ్రామంలో 4ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రుద్రపల్లి లచ్చన్న, అల్లూరి గంగారాం, తోటలను మరియు బోరె రాజయ్య, డ్రాగన్ ఫ్రూట్ తోటని సందర్శించడం జరిగింది, ఇలాగే నూతన పంటలకి రైతులు సాగుకి ముందుకి రావాలని ప్రభుత్వం సబ్సిడీలు పొందాలని చెప్పటం జరిగింది వివిధ దశలలో ఉన్న ఆయిల్ పామ్ గెలలను పరిశీలించి వాటికి తగు ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించడం జరిగింది, ఒక్కో ఆయిల్ పామ్ చెట్టుకు దాదాపు10నుండి 12 గెలలు వేయడం గమనించారు, మొత్తం తోటలోని గెలలు కొన్ని మొదటి కోతకి సిద్ధంగాఉన్నాయని పక్వానికి వచ్చి కోతకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు, విధంగా జిల్లా ఉద్యాన అధికారి లత, మాట్లాడుతూ ఇప్పటి వరకు జగిత్యాల జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులందరు ఉద్యాన శాఖ సలహాలు సూచనలు పాటించడం జరిగిందని కావున కోతకు వచ్చే ఆయిల్ తోటల రైతులు సంయమనం పాటించి సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరడం జరిగింది, అదే విధముగా గెలల కోతకు సంబంధించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు గెలలు కోసే విధా నం గురించి ఉద్యాన శాఖ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ధర్మపురి హెచ్ ఈ ఓ వంశీకృష్ణ , (లోహియా కంపెనీ,ప్రతి నిధి రమణ అయిల్ పామ్ అభ్యుదయ రైతులు పాల్గొనటం జరిగింది.

# మద్యానికి బానిసై తిండి తినక వ్యక్తి మృతి .



**వెల్గటూర్, మే 10 చట్టం. :** జగిత్యాల జిల్లా వెల్గటూర్: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం నర్సపురం గ్రామానికి చెందిన కొయ్యాడ వెంకటేష్, తండ్రి:లచ్చన్న, 45 సంవత్సరములు, గౌడ్ కులం అనునతడు చాలా సంవత్సరములుగా మద్యానికి బానిసైనాడని, ప్రతిరోజు మద్యం తాగేవాడని, అలాగే ఒక వారం రోజు నుంచి ప్రతి రోజు ఎలాంటి ఆహారం తీసుకోకుండా మద్యం తాగుతున్నాడని, తను ఎంత చెప్పినా అన్నం తినలేదని చెప్పి, శనివారం 9.05.2026 రోజు రాత్రి సమయంలో తన కొడుకు కొయ్యాడ వెంకటేష్, వెల్గటూర్ మండలంలోని జగదేవ్ పేట గ్రామంలో గల తమ బంధువైన అమరగొని వెంకటేష్ నివాసానికి వచ్చి , ఎలాంటి ఆహారం తీసుకోకుండా మద్యం తాగి పడుకున్నాడని, ఈరోజు ఉదయం సమయాన తన కొడుకు ని నిద్ర లేపుదామని వెంకటేష్ ప్రయత్నించగా, తన కొడుకు మరణించి ఉన్నాడు అని చెప్పి, తన కొడుకు ఎలాంటి ఆహారం తీసుకోకుండా మద్యం తాగడం వల్ల అనారోగ్యానికి గురి అయ్యి చనిపోయాడని, అతని మృతి పై ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని, అతని తల్లి అయిన కొయ్యాడ నరసవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పి.ఉదయ్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి, శవపంచనామ నిర్వహించి, పోస్టుమార్టం అనంతరం మృతుడి శవంను తన తల్లికి అంత్యక్రియల నిమిత్తం అప్పజెప్పినారు. ఇట్టి సంఘటన స్థలాన్ని జగిత్యాల డిఎస్ పి శ్రీ కె.పురుషోత్తశీ రెడ్డి , ధర్మపురి సీఐ శ్రీ రాశీనరసింహ రెడ్డి సందర్శించినారు.కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగతుంది అని తెలిపారు.

# అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా నాలుగో రోజు సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా/మే 10 ,(చట్టం బ్యూరో) :** శ్రీరాముని ఆరాధించడం వలన సకల శుభఫలాలు కలుగుతాయని శ్రీరాముడు ధర్మానికి ప్రతీకని సత్యానికి నిర్వచనమని వాల్మీకి మహర్షి రచించిన సుందరకాండని పఠించిన గాని విన్నను గాని, మానసిక శారీరక శక్తి పెరుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఽ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి గారు వారి పరివారంతో కలిసి నాలుగవ రోజు సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం ప్రారంభోత్సవం సందర్భంగా వారు భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.

బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపెల్లి మహేశ్వర శర్మ గారి మార్గదర్శకమున నిర్వహిస్తున్నటువంటి ఈ ప్రవచనాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని రోజు వారీ కార్యకలాపాలలో అవలంబించి విజయాలను సాధించాలని వారు సూచించారు. కార్యక్రమంలో భాగంగా చేసినటువంటి పలు భజనలు స్ఫూర్తి నింపాయి

# డివిజన్ స్థాయిలో ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10 ,(చట్టం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం(ఐడీఓసీ)లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణితోపాటు డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు.

సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ప్రతీ సోమవారం ఆర్డీఓలు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి ప్రతీ సోమవారం నిర్వహించే డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# వివేకానంద విద్యానికేతన్ స్కూల్ బస్సులను తక్షణమే సీజ్ చేయాలి

- పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు వివేకానంద విద్యానికేతన్ స్కూల్ బస్సులు
- ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అద్దె తిప్పుతున్నారు
- తక్షణమే స్కూల్ బస్సులను సీజ్ చేయాలి
- పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ ;




**ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మే 10 ,(చట్టం బ్యూరో) :** కరీంనగర్ వివేకానంద విద్యానికేతన్ హై స్కూల్ యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వారి బస్సులను ప్రైవేటు పెళ్లిళ్లకు,ఫంక్షన్లకు పంపించడం జరుగుతుందని పి డి ఎస్ యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిబంధనలను పాటించకుండా యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా బస్సులు పంపియడం జరిగిందని,ఇలా ఫంక్షన్లు,పెళ్లిళ్లకు పంపించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,ఎందుకంటే ప్రైవేట్ బస్సులలో విద్యార్థుల సామర్థ్యాన్ని ప్రకారం ఎక్కించుకుంటారని,కానీ పెళ్లిళ్లు ఫంక్షన్లు వాళ్ళ ఇష్టానుసారంగా ఎక్కించుకొని ప్రయాణించడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని,కాబట్టి తక్షణమే ఆ పాఠశాల యొక్క బస్సులను సీజ్ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# 3 రోజుల్లో కీళ్ల నొప్పులు తగ్గే అద్భుత చిట్కాలు ఇవే, ఇక నుంచి బాధపడనక్కర్లేదు!



ప్రస్తుతం చాలా మంది కీళ్ల నొప్పుల సమస్యలతో బాధపడుతున్నారు. అయితే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు ఆయుర్వేద నిపుణులు సూచించి పలు చిట్కాలు పాటిస్తే మంచి ఫలితాలు పొందుతారు.

పెరుగుతున్న వయస్సు కారణంగా చాలా మందిలో కీళ్ల నొప్పులు వస్తున్నాయి. ఈ సమస్యనే మరికొందరు ఆర్థరైటిస్ అని పిలుస్తారు. అయితే భరించలేని కీళ్ల నొప్పులతో బాధపడుతున్నవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. దీని కారణంగా నడవడంలో కూడా సమస్యలు వస్తున్నాయి. దీని ప్రభావం కొంత మందిలో చర్మం, కళ్ళు, ఊపిరితిత్తులు, గుండె, రక్త నాళాలులో సమస్యలు కూడా వస్తున్నాయి. కాబట్టి ఈ వ్యాధితో బాధపడేవారు తప్పకుండా పలు నివారణలు పాటించాల్సి ఉంటుంది. ఆర్థరైటిస్ సమస్యను సకాలంలో తగ్గించడానికి చాలా రకాల చిట్కాలున్నాయి. వాటిని కూడా వినియోగించాల్సి ఉంటుంది.

**జీవనశైలిలో ఈ మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది:**

**రెగ్యులర్ వ్యాయామం:**

శరీరానికి శారీరక శ్రమ చాలా ముఖ్యం. అయితే ప్రస్తుతం చాలా మందిలో ఎలాంటి శ్రమ లేకపోవడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. అంతేకాకుండా కీళ్లలో రక్త ప్రసర తగ్గి కీళ్ల నొప్పులు కూడా వస్తున్నాయి. కాబట్టి ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందడానికి తప్పకుండా వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

**ఊబకాయం:**


శరీర బరువు అతిగా పెరగడం కారణంగా కూడా కీళ్ల నొప్పులు వస్తూ ఉంటాయి. మోకాళ్లపై శరీర బరువు ఒత్తిడి పడడం వల్ల తీవ్ర నొప్పులు వస్తున్నాయి. అయితే ఇలాంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా శరీర బరువును నియంత్రించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆర్థరైటిస్ నొప్పులు అతిగా ఉంటే తప్పకుండా వైద్యులను సంప్రదించాల్సి ఉంటుంది.

# అధిక బరువు సమస్యగా ఉందా



ఇటీవలి కాలంలో స్థూలకాయం ప్రధాన సమస్యగా మారిపోయింది. ఈ క్రమంలో బరువు తగ్గించేందుకు వివిధ రకాల ప్రయత్నాలు చేసి విఫలమౌతున్నారు. కొంతమంది వ్యాయామం చేస్తుంటే మరికొందరు డైట్ తగ్గించడం చేస్తున్నారు. అయితే కొన్ని సూచనలు పాటిస్తూ కొన్ని రకాల ఆహార పదార్థాలకు దూరంగా ఉంటే బరువు తగ్గించడం పెద్ద సమస్యే కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు..

వైట్ రైస్ బరువు తగ్గించాలంటే వైట్ రైస్ సాధ్యమైనంతవరకూ తగ్గించేయాలి. రోజూ అదే పనిగా అన్నం తింటుంటే బరువు విపరీతంగా పెరుగుతారు. వైట్ బ్రెడ్ చాలామందికి బ్రేక్ ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్ తినడం అలవాటు. ఇష్టంగా తింటుంటారు. కానీ ఇది ఏ మాత్రం మంచి అలవాటు కాదు. అధిక బరువు సమస్యకు ఇదే ప్రధాన కారణం. స్థూలకాయాన్ని మరింత పెంచుతుంది. ఆయిలీ ఫుడ్స్ మీరు నిజంగా బరువు తగ్గించుకోవాలనుకుంటే..ఇవాళ్టి నుంచే ఆయిలీ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. ముఖ్యంగా కచౌరీ, సమోసా, పూరీ వంటి పదార్థాలు మానేయాలి. పాల ఉత్పత్తులు బరువు తగ్గించుకోవాలనుకుంటే తక్షణం పాల ఉత్పత్తులైన పాలు, పెరుగు, పన్నీర్, ఛీజ్ వంటివి తగిన మోతాదులోనే తీసుకోవాలి. ఐస్ క్రీమ్స్ ఐస్ క్రీమ్స్ అంటే ఇష్టం లేనివారుండరు. దాదాపు అందరూ ఇష్టపడతారు. కొంతమందైతే రాత్రి నిద్రించే ముందు తప్పనిసరిగా ఐస్ క్రీమ్ తీసుకుంటారు. ఈ అలవాటు మానుకోకపోతే స్థూలకాయం నియంత్రణ సాధ్యం కాదు.



# కంటి కింద నల్లటి వలయాలు 3 వారాల్లో మాయం



కళ్లు మనిషికి గుర్తింపునిస్తాయి. అవే కళ్లు అందాన్ని ఇనుమడిస్తాయి. అందుకే ఆ కళ్లు ఎప్పుడు ఆకర్షణీయంగా, మెరుస్తూ ఉండాలని కోరుకుంటారు. అదే సమయంలో కళ్ల కింద ఏర్పడే నల్లటి మచ్చలు లేదా డార్క్ సర్కిల్స్ మొత్తం కంటి అందాన్నే పాడు చేసేస్తుంటాయి. కంటి కింద నల్లటి వలయాలు ఏర్పడటం ఇటీవలి కాలంగా చాలా మంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య. కళ్లు ఎంత అందంగా ఉన్నా..కంటి కింద డార్క్ సర్కిల్స్ ఉంటే మొత్తం అందాన్ని నాశనం చేస్తాయి. అయితే బాదం ఆయిల్ మాస్క్‌తో ఈ సమస్య నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. బాదం ఆయిల్ మాస్క్ అప్లై చేస్తే కంటి కింద ఏర్పడే డార్క్ సర్కిల్స్ నుంచి విముక్తి పొందవచ్చు. ఇది ఎలా పనిచేస్తుంది, ఎలా చేయాలనే వివరాలు మీ కోసం..

**బాదం ఆయిల్ మాస్క్ తయారీకు కావల్సిన వస్తువులు**

**ఒక స్పూన్ బాదం నూనె, అర స్పూన్ నిమ్మరసం**

**బాదం ఆయిల్ మాస్క్ ఎలా తయారు చేయాలి**

బాదం ఆయిల్ మాస్క్ తయారుచేసేందుకు ముందుగా చిన్న గిన్నె తీసుకుని అందులో ఒక స్పూన్ బాదం ఆయిల్, అర స్పూన్ నిమ్మరసం వేయాలి. ఈ రెండింటినీ బాగా కలిపి మిశ్రమంగా చేసుకోవాలి. అంతే మీకు కావల్సిన బాదం ఆయిల్ మాస్క్ తయారైనట్టే.

**బాదం ఆయిల్ మాస్క్ ఎలా అప్లై చేయాలి**

బాదం ఆయిల్ ఐ మాస్క్ అప్లై చేసేముందు ముఖాన్ని నీళ్లతో శుభ్రం చేసుకోవాలి. ఆ తరువాత ఈ మిశ్రమాన్ని కంటి కింద బాగా అప్లై చేయాలి. కాస్సేపు అలా ఉంచేయాలి. అనంతరం కాటన్ లేదా నీళ్లతో శుభం చేసుకోవాలి. వారానికి కనీసం రెండుసార్లు ఇలా చేస్తే మంచి ఫలితాలుంటాయి.

# మందార పువ్వుతో తెల్ల జుట్టు నల్లగా



ప్రస్తుతం చాలా మంది జుట్టు ఒత్తుగా, దృఢంగా చేసుకోవాడినికి మార్కెట్‌లో లభించే రసాయనాలతో కూడిన ప్రోడక్ట్స్ వినియోగిస్తున్నారు. అయితే వీటిని వినియోగించడం వల్ల ఫలితాలు పొందిన కొంత కాలం వరకే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఈ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందడానికి మందార పువ్వు ప్రభావవంతంగా సహాయపడుతుంది. ఆయుర్వేదంలో ఎర్ర మందార పువ్వుకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. దీని వల్ల జుట్టు మెరవడమేకాకుండా తెల్ల జుట్టు నల్లగా మారుతుంది. మందార పువ్వును పొడి జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టుకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం..

**మందార పువ్వులో ఉండే గుణాలు:**

మందార పువ్వులో చాలా పోషకాలు ఉంటాయి. ఇందులో అమైనో ఆమ్లాలు, విటమిన్ సి, యాంటీమైక్రోబయల్ వంటి పోషకాలు లభిస్తాయి. జుట్టుకు దీన్ని అప్లై చేయడం వల్ల వెంట్రుకలకు అన్ని రకాల మూలకాలు లభిస్తాయి. అంతేకాకుండా దీనిని టీగా చేసుకుని తాగితే చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. కొలెస్ట్రాల్ సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఈ టీని తాగాలి. అంతేకాకుండా ఈ టీని జుట్టు కూడా అప్లై చేయడం వల్ల కూడా చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి.

**మందార పువ్వుల హెయిర్ మాస్క్ తయారీ విధానం:**

మందార పువ్వుల హెయిర్ మాస్క్ తయారీ చేయడానికి ముందుగా మందార పువ్వు పొడిని తీసుకుని అందులో రోజ్ వాటర్, కొబ్బరి నూనెను వేసి మిక్స్ చేసి జుట్టు అప్లై చేయాల్సి ఉంటుంది. ఇలా క్రమం తప్పకుండా జుట్టుకు అప్లై చేయడం వల్ల చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయి. అంతేకాకుండా తెల్ల జుట్టు నల్లగా మారుతుంది.

**పొడి జుట్టు మెరిసేలా కనిపించేందుకు ఇలా చేయండి:**

చాలా మందిలో పొడి జుట్టు కారణంగా వెంట్రుకలు నిర్జీవంగా మారుతున్నాయి. అయితే ఇలాంటి చిన్న చిన్న సమస్యలతో బాధపడేవారు తప్పకుండా జుట్టుకు పైన పేర్కొన్న మిశ్రమాన్ని కూడా వినియోగించవచ్చు. అంతేకాకుండా మందార పువ్వులను పేస్ట్‌లో అలోవెరా జెల్ కలపడం వల్ల రెట్టింపు ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు తెలుపుతున్నారు. అయితే ఇందులో ఉండే గుణాలు తెల్ల జుట్టు సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తాయి.

# 9 మార్గాలతో దంత సమస్యలకు చెక్



దంతాలు శరంలో ఓ భాగం. వీటి వల్లే మనం సరిగ్గా ఆహారాలను నమల గలుగుతాము, ఆస్వాదించగలుగుతాము. దంతాలు లేకపోతే చాలా కష్టం..అయితే వివిధ రకాల ఆహారాలు తీసుకోవడం వల్ల చాలా మందిలో దంతాలు బలహీనంగా మారుతున్నాయి. అంతేకాకుండా దంతాలు పసుపు రంగులోకి మారుతాయి. దీంతో పాటు కుహరం సమస్యలు కూడా వస్తున్నాయి. ఈ సమస్యలే చిగుళ్ళ నుంచి రక్తస్రావానికి దారి తీస్తుంది. కాబట్టి దంతాలను సంరక్షించుకోవడం చాలా మంచిది. లేకపోతే తీవ్ర సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. కాబట్టి దంతాలను రక్షించుకోవడానికి మనం ఎలాంటి చర్యలు తీసుకోవాలో తెలుసుకుందాం.

**దంతాలను శుభ్రంగా ఉంచుకోవడానికి మార్గాలు:**

1. దంతాలను శుభ్రంగా శుభ్రంగా ఉంచుకోవడానికి..ప్రతిరోజూ కనీసం 2 సార్లు బ్రష్ చేయాలి. ఉదయం లేచిన తర్వాత ఒక సరి, నిద్రపోయే ముందు తప్పకుండా దంతాలను శుభ్రం చేసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు.
2. చాలా మంది ఏళ్ల తరబడి ఒకటే టూత్ బ్రష్‌ని వినియోగిస్తున్నారు. అయితే 2 నుంచి 3 నెలలకు ఒక సారి మార్చాలని నిపుణులు చెబుతున్నారు.
3. ఎలాంటి ఆహారాలు తిన్నా తప్పకుండా మౌత్ వాష్ చేసుకోవడం చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. లేకపోతే తీవ్ర దంతాల సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి.
4. నోటి దుర్వాసనతో బాధపడేవారు లవంగం, యాలకులు లేదా సోపును మౌత్ ఫ్రెషనర్‌గా వినియోగించడం చాలా మంచిది.
5. ఆహార పీచులు దంతాల మధ్య చిక్కుకున్నప్పుడు, వేపతో చేసిన సహజ టూత్‌పిక్‌ని ఉపయోగించండి.
6. కొన్నిసార్లు దంతాల మురికి టూత్‌పిక్‌తో శుభ్రం చేస్తారు. ఇలా చేయడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు.
7. నెలకోసారి మీ దంతాలను మంచి దంతవైద్యునితో పరీక్షించుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా శుభ్రం చేయించుకోవాల్సి ఉంటుంది.
8. చల్లగా లేదా వేడి వస్తువులను తినడం మంచిది కాదని నిపుణులు తెలుపుతున్నారు.
9. శీతల పానీయాలు లేదా సోడా కూడా దంతాలకు చాలా హాని కలిగిస్తుందని కాబట్టి వీటిని అతిగా తాగకపోవడం చాలా మంచిది.



# ఈ ఆకుల రసంతో గ్లోయింగ్ స్కిన్ 5 రోజుల్లో మీ సొంతం!

అందమైన ముఖం పొందడానికి, చర్మంపై మెరుపు రావడానికి చాలా మంది మార్కెట్‌లో లభించే చాలా రకాల ప్రోడక్ట్స్ వినియోగిస్తున్నారు. అయితే వీటిని వినియోగించడం వల్ల ఫలితాలు పొందిన స్వల్పకాలం మాత్రమే ఉంటుంది. కాబట్టి దీర్ఘకాలి ఫలితాల కోసం తప్పకుండా ఆయుర్వేద నిపుణులు సూచించి పలు చిట్కాలను పాటించాల్సి ఉంటుంది. అయితే ఈ చిట్కాలను పాటిండం వల్ల చర్మ సమస్యలు కూడా దూరమవుతాయని నిపుణులు తెలుపుతున్నారు. అంతేకాకుండా బొప్పాయి ఆకులతో తయారు చేసిన మిశ్రమాన్ని వినియోగించడం వల్ల మంచి ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**బొప్పాయి ఆకులు వల్ల కలిగే ప్రయోజనాలు:**

ఓన్లీ మై హెల్త్ పేర్కొన్న వివరాల ప్రకారం..బొప్పాయి ఆకులు చర్మానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ ఎ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, సోడియం, మెగ్నీషియం మొదలైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి అన్ని రకాల చర్మ సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. బొప్పాయి ఆకులను ముఖానికి ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం..

మొదటి పద్ధతి:ముందుగా బొప్పాయి ఆకులను తీసుకోవాలి. ఆ ఆకులను శుభ్రంగా కడగాలి. వాటిని ఫైన్‌గా మిశ్రమంలా చేసుకోవాలి. ఇలా తయారైన జ్యూస్‌ని వడపోసి తాగవచ్చు.

**చర్మానికి బొప్పాయి ఆకుల వల్ల కలిగే ప్రయోజనాలు:**

బొప్పాయి ఆకుల్లో ఉండే ఎంజైమ్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేయడానికి కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా చర్మాన్ని మెరుగుపరుస్తుంది. చర్మంలోని మూసుకుపోయిన రంధ్రాలను తెరిపించేందుకు సహాయపడుతుంది. చర్మంపై మొటిమలను తగ్గించడానికి కూడా బొప్పాయి మిశ్రమం సహాయపడుతుంది. ఇందులో ఉండే గుణాలు ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించడానికి కూడా దూరమవుతాయి.

# నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నారా?

నిద్రలేమి సమస్యలతో బాధపడుతున్నవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరోగ్య నిపుణులు సూచించి ఈ కింది చిట్కాలను పాటించాల్సి ఉంటుంది..

ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి మంచి నిద్ర కూడా చాలా అవసరం. అందుకే చాలా మంది వైద్య నిపుణులు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి 7 నుంచి 8 గంటలు నిద్రపోవాలని సూచిస్తారు. అయితే నిద్ర పట్టని చాలా మంది మార్కెట్‌లో లభించే చాలా రకాల ఔషధాలను తీసుకుంటున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్‌లో చాలా రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అయితే సులభంగా నిద్ర పట్టడానికి ఈ ఇంటి చిట్కాలు పాటించాల్సి ఉంటుంది. వాటిని



పాటించడం వల్ల సులభంగా ఆరోగ్యమైన నిద్ర పొందుతారు.

**స్మార్ట్ ఫోన్ వినియోగించడం మానుకోండి:**

చాలా మంది ప్రజలు పడుకున్న తర్వాత అరగంట పాటు ఫోన్‌ని ఉపయోగిస్తూ ఉంటారు. అయితే ఇలా చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తిని ప్రభావితం చేస్తుంది. మెలటోనిన్ అనే హార్మోన్ నిద్రలేమి సమస్యలకు దారి తీసే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. మీరు పడుకునే ముందు ఫోన్ నుంచి దూరంగా ఉంటే చాలా మంచిది.

**పడుకునే ముందు ముఖం కడుక్కోవాలి:**

రోజూ నిద్రపోయే ముందు చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల చాలా రిలాక్స్ అవుతారు. ఆ తర్వాత పడుకుంటే వెంటనే నిద్ర పట్టే అవకాశాలున్నాయి. నిజానికి మన ముఖంపై 40 కంటే ఎక్కువ కండరాలు ఉంటాయి. ఇవి మన శరీరంలోని ఇతర భాగాలకు సంకేతాలను పంపుతాయి. ముఖం రిలాక్స్‌గా ఉంటే శరీరం కూడా రిలాక్స్‌గా ఉంటుంది.

**ఆలోచించవద్దు:**

పడుకున్న తర్వాత చాలా సార్లు మన మనస్సులో రకరకాల ఆలోచనలు రావడం మొదలవుతాయి. మీరు రోజంతా ఏమి చేసారు, రేపు ఉదయం నిద్రలేవగానే ఏమి చేస్తారని ఆలోచిస్తారు. ఇలా ఆలోచించడం మానుకుంటే చాలా మంచిదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

**శ్వాస వ్యాయామం:**

శ్వాస వ్యాయామం చేయడం వల్ల కూడా మెదడుకు రక్త ప్రసరణ పెరుగుతుంది. దీని కారణంగా ఆక్సిజన్ స్థాయి కూడా పెరుగి.. ఒత్తిడి ఇతర అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దీంతో మీరు సులభంగా నిద్రపోతారు. కాబట్టి నిద్రలేమి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా ఇలాంటి వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

## అమ్మ




అమ్మ
తొమ్మిది నెలలు
నేను కడుపులో పెరుగుతున్నప్పుడు
నేనెవరో తెలియక బాధ పడిన అమ్మ
నేను పుట్టగానే
వంశోద్ధారకుడు పుట్టాడని అందరు
అనుకుంటుంటే సంతోషించి సంబరంతో
ఉబ్బి తబ్బిబ్బయి తడిసి ముద్దయిన అమ్మ
నేను పెరుగుతుంటే
నాతో పాటు ఆశలు పెంచుకున్న అమ్మ
నాకు ఉద్యోగం వచ్చినప్పుడు
పచ్చడిని పరమాన్నం పులిహోర గా తింటూ
కాలాన్ని గడిపిన అమ్మ
సంతోష సమయం
రాగానే శివైక్యం చెంది
కష్టాలు కన్నీళ్లు మాత్రమే అనుభవించి
మంచి రోజులు రాగానే మాయమై
కనబడని దేశానికి
వెళ్లి పోయింది
అమ్మ మీ ఋణం
తీర్చుకునేది ఎట్లా ?
మళ్లీ జన్మంటు ఉంటే పేదరికం లేని
సమాజం లో మీకు కొడుకుగా పుట్టి
మీకు ఇష్టముంటే ఏమిటో తెలియకుండా
ఆనందంగా ఉన్న రోజులను చూడాలని
వుంది.

అమ్మ అనే పదం మధురాతి మధురం
అమ్మ త్యాగమూర్తి
అమ్మ ఆదర్శం
అమ్మ ను మమ్మీ చేసి
మదర్స్ డే నాడు
కేకులు కట్ చేయడం కాదు
మనల్ని నవమాసాలు మోసి
పెంచి పెద్ద చేసిన అమ్మకు రోజు మదర్స్ డే
నే

డాక్టర్. ఎస్. విజయ భాస్కర్,
అధ్యక్షులు,
హైదరాబాద్ ఓల్డ్ సిటీ రైటర్స్ అండ్
కల్చరల్ అసోసియేషన్ (హౌకా) సైదాబాద్
హైదరాబాద్


## ఆరాట రాజకీయాలు



ప్రజాప్రతినిధులు ప్రజాహితమే
సమాజాభివృద్ధి కోసమే పాటు పడే రోజులు
ఆనాడు
నేడు స్వప్రయోజనానికే ఉచితపథకాలు
ఆకర్షణీయమైన ప్రలోభాలు ప్రవేశపెట్టి
ప్రజలను సోమరిపోతులుగా చేసి తమ
అభివృద్ధి
సమాజాభివృద్ధి అనడం సర్వవిధితం
స్వలాభం లేనిదే ఏ పని చేయని
రాజకీయనాయకులు
పదవి కోసం కోట్లు ఖర్చు పెట్టి
ప్రజాశ్రేయస్సే మా లక్ష్యం అని
తమ సంపాదన కోసమే పాటు పడటం
నైతిక విలువలు సంస్కారాన్ని వదలి
పదవి ధనార్జన కోసమే
అని
పదవి కోసమే ఆరాటం తప్ప ప్రజాహితం
పట్టించుకునే రాజకీయనాయకులే
ఆనాడు దేశం కోసం తమ సర్వస్వం
అర్పించారు నాయకులు
నేడు పదవి కాపాడుకోవడం కోసం కోట్లు
ఖర్చు పెడుతు
మానవత్వాన్ని మరిచే నాయకులు
ఓ యువతా అభివృద్ధి మీ భుజస్కంధాలపై
ఉన్నది
యుక్తాయుక్త విచక్షణతో సరి అయిన
నాయకుని ఎన్నుకోండి
అవినీతిని ఎదుర్కొనండి
రాజకీయ ఆర్భాటాల కన్న
ప్రజాహితమే అభివృద్ధి అని పోరాడండి..!!

కవిమిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్.
(పుష్యమి)
విశాఖపట్నం

## నడయాడే, దేవత! అమ్మ!





పల్లవి:-
అమ్మంటే!ఎవరో నీకు
తెలుసా?అమ్మ ప్రేమంటే!ఏమిటో
నీకు తెలుసా?
అమ్మవతారాలెన్నో తెలుసా?
అమ్మ అనురాగం, ఆప్యాయత
తెలుసా?
"అమ్మంటే"
చ:1
తన కడుపులో నినుమోస్తూ,,
మోయనట్లు నటిస్తుంది!
నటనలో తను మారుపేరై!జీవిస్తూ,,
గడుపుతుంది!
నీకు ఊపిరాడకుంటే!వాయు
దేవుడయ్యింది!
నీ ఆకలి తీర్చేందుకు,, అన్నపూర్ణ అయ్యింది!
అమ్మంటే!ఆమేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే! అదేనని!తెలుసా?
చ:2
నీవుపుట్టగానే,, తనూ మళ్ళీ పుట్టింది!
పడినబాధలన్ని కూడా భూదేవిగా
భరించింది!
నీకు పాలు ఇచ్చేందుకు,,
తనే!కరిగి పోయింది,,నీవు
మారాంచేస్తే!తాను-
బూచాడుగ మారింది!
అమ్మంటే!ఆమేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే!అదేనని!తెలుసా?
చ:3
చందమామ రాకున్నా-
వస్తాడని చెప్పింది!
తనే,,పిల్లిగా మారి "మ్యావ్" మంటూ
అరిచింది!
ఆ,,అని!నీవు నోరు తెరువ-నోట్లో బువ్వ
కుక్కింది!
ఆ బువ్వను నువ్వు తింటే,,చాలు-తన
కడుపేనిండింది!
అ వ ౣ్మ ం టే! ఆ వే ౕ న న ి! తె లు ౕ సా ? ఆ వ ౣ్మ
ప్రేమంటే!అదేనని!తెలుసా?
చ:4
నీవు నవ్వావంటే!అమ్మ ఉప్పొంగిపోతుంది!
నీవు పడితే చాలు-తనే పడినట్లుగ
తలుస్తుంది!
నీవేడ్చావంటే!చాలు!ఏడ్చకనే ఏడుస్తుంది!
నీ ఏడ్పుకు ఓదార్పుగా,,
ఎన్నో కథలు చెబుతుంది!
అ వ ౣ్మ ం టే! ఆ వే ౕ న న ి! తె లు ౕ సా ? అ వ ౣ్మ
ప్రేమంటే!అదేనని!తెలుసా?
చ:5
నీవెంతగ యెదిగినా- పసిబిడ్డగ చూస్తుంది!
నీభార్యా,పిల్లలు ఉన్నా- నిన్ను చూసి
మురుస్తుంది! కష్టాలెన్ని ఎదురైనా!నిన్నే
చూసి మరుస్తుంది!
ఆ దైవం తన మారుగా,,
అ వ ౣ్మ నే ! ప ం ప ి ం చ ి ం ద ి , ,
అమ్మంటే!ఆమేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే! అదేనని!తెలుసా?
అమ్మవతారాలెన్నో తెలుసా?
అమ్మ నడయాడే,,
దేవతని తెలుసా?
అమ్మంటే!ఆమేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే! అదేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే! అదేనని!తెలుసా?
అమ్మ ప్రేమంటే!అదేనని!
నీకు తెలుసా?

రచన: "వాగ్గేయరత్న"
డా.కడివేటి మునిరత్నం,
రచయిత, అంతర్జాతీయ గాయకులు,
తిరుపతి.



## " ప్రగతి మొక్క ప్రక్కన కలుపు మొక్కలు.."



-ప్రగతి మొక్క ప్రక్కన కలుపు మొక్కలు,
-తులసివనం లో గంజాయి విత్తనాలు సాగు,
-సుగంధము ప్రక్కన దుర్గంధపు కొమ్మలు,
-కొలువు దీరిన రెమ్మలు ఈ బొమ్మలు,
-సంజాయిషీ ఇవ్వలేని గంజాయి ముంజలు,
-ఎలా అవ్వగలరు తెలుసుకోవాలి కాంతిపుంజాలు,వెలుగురేఖలు, దివ్వెలు, క్రొవ్వోతులు,
-కంట్లో కారం చల్లే ఇజాల పండితులు,
-బడిపంతులు,ఆచార్య బోధించలేని సిద్ధాంతాలు,
-అధికారం కోసం కప్పగింతలు వేసే అప్పగింతల కర్త, క్రియ,
-రాని నవ్వును ముఖం మీద చూపిస్తూ,అసత్యం,అధర్మం,అవినీతి,దుర్మార్గం, హింస,అసహ్యం, నీచం,అనూహ్యం,
-మూర్ఖత్వం,నికృష్టం, నిట్టూర్పును తూర్పార బట్టిన గంజాయిమొక్కను,
-వ్యాపారం అనుకూలత లేనందున, బెల్లంబట్టిలతో,సారా తయారీకి, మత్తు మందు తయారు కి పూనుకున్నా,
-ఎర్రచందనంతో అక్రమార్జనకు నడుంబిగించా,
-అధికారం కోసం అర్రులు చాచే సంకుచిత,అనుచిత, పథకాల రూప కల్పనలు లో మునిగిన దౌర్భాగుడును,
-లింగభేదం, పేరిట పథకాలు ఖజానాలో లోటు నాకు ఖేదం,
-రాబడికి బడిలో పాఠాలు, వివాహానికి మూడం,అనుత్పాదకత అనుకరణకు అడ్డాలు తెలిసినా చెప్పలేని అక్షరాస్యుడను,
-దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు తీసుకోవాలని ఏ బ్యాంకు దగ్గరకు వెళ్ళను??
-పదవుల కోసం, పెదవులకు లిప్టిక్,మురుగు, సెప్టిక్లో శుభ్రత, నిర్వహణ ఏది?
-కథలేగానీ, ప్రజల వెతలు,రాతలు చూడరా?
-త్రాగడానికి చుక్క నీరు దొరకదు,చుక్కలు, గంజాయి,నల్లమందుతో యువత,పబ్బు,క్లబ్స్ ముందు పడిగాపులు,
-వైద్యం దొరకని క్యాన్సర్, బోదకాలు, చోద్యం చూస్తున్న వైద్య సిబ్బంది పారదర్శకాలు, -అడిగితే మోకాలు అడ్డు,రావు నాకు ఎక్కాలు, ఇస్తారు నాకు చిరిగిన చొక్కాలు,
-శ్రామికుల స్వేదం కోసం నాద స్వరం,ఇదో సరికొత్త శాస్త్రీయ జీవన.వేదం,
- బల్లెం,అడుగుఅడుగునా ఖేదం,అంశాల వారి బహుళ పార్టీల మిత్రభేదం, ఇదొక రకమైన నల్లమందు,
-మాదక ద్రవ్యాలు నాడి,మెదడు అవయువ వ్యవస్థకు హానికరం,ఆకస్మికంగా ఆపితే,ప్రాణాంతకం,
-నాసిరకం విత్తనాలు ఏదైనా కలుపుమొక్కలే, ప్రగతిపథంకు నూతన శకానికి అంతిమ యాత్రలే, ఆత్మహత్య లకు మాత్రలే,
-తులసివనం వ్యవస్థలో,గంజాయి మొక్కలు,వ్యక్తులతో అవస్థలు,
-దుష్ప్రభావాలను తగ్గించే, భార్భిటురేట్లు విషాన్ని ,వ్యసనానికి,యువత హంసమీద ఆశీనుడు కాకముందే తల్లిదండ్రులు,ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది, పరీక్షలు,పారదర్శకత ఉపేక్షితం..
-యువత కళ్ళు తెరవండి..ఆయువు,ఆరోగ్యం,ఐశ్వర్యం..పై దృష్టి పెట్టండి...

-చందు ఆంజనేయులు, విశ్రాంత
ప్రాచార్యులు, సామాజిక విశ్లేషకులు,

## అమ్మకు అభివందనం



అగ్నిగర్భ నందున లేదు అమ్మ కన్న మిన్న.
ఆమె హృదయముగాదే మెత్తనైన వెన్న.

మాతయే మానవ లోకము నందున మధుర
భావన.
మానవ జగతి యంతయు మాతృమూర్తి
ఉద్భావన.

జనని గాదే పుడమికి దిగివచ్చిన జాబిలి.
జగతిన కలిగించరాదు ఆమె కెప్పుడు
అంకిలి.

బ్రహ్మ సృష్టించిన అపురూప భాగ్యలక్ష్మి
అమ్మ.
బంధముతో పిల్లలకు ఎటువంటి కష్టము
రానివ్వని అమ్మ.

అమ్మ అను నామమే ఒక కమ్మని నాదము.
అంచ బాబా వ్రాసిన అద్భుత వేదము.

పురుటి నొప్పులతో బిడ్డలను వెలికి తెచ్చు
మాత.
పుడమి కన్న సహనము నందున ఘనత.

అమృతమును పిల్లలకు పంచెడి మోహిని
జనయిత్రి.
అస్రమును క్షీరముగ మార్చెడి అద్భుత
ప్రసవిత్రి.

అమ్మ యనెడి భావనయే అద్భుత తత్వము.
అనుగుకు పరమాత్మ యిచ్చిన రూపమే
మాతృత్వము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి

## కపటం



మాటల్లో తేనె పూసి, మనసులో విషం
దాచారు.
నవ్వుతూ దగ్గరై, వెన్నుపోటు పొడిచారు.
పైకి పాలుపొంగులా, లోన కాలకూటములా,
ప్రతి అడుగులోనూ నటనలో ఆరితేరినవారు.

కళ్లలో ప్రేమ ఒలికిస్తూ, కత్తి నూరారు.
తోడుంటామంటూ, దారి తప్పించారు.
నమ్మకాన్నే ఆయుధంగా, గుండెలు కోశారు.
ముసుగు తొలగితే కానీ, నిజం తెలియదు
లోకానికి!

మోసం చేసినవాడు చరిత్రలో మిగలడు.
మనసు గెలిచినవాడు ఎన్నటికీ ఓడిపోడు.
కాలం తీర్పు ఇస్తుంది ఒకనాడు,
ముసుగులు తొలగిపోతాయి అప్పుడు!

రక్త సంబంధమనే పేరుతో మోసం చేస్తారు.
తోడబుట్టిన వాళ్లమంటూ గోతులు
తవ్వుతారు.
ప్రతి బంధాన్నీ స్వార్థానికే వాడుకుంటారు,
మానవత్వాన్నే మంట గలుపుతారు.

అధికారం కోసం, ఆస్తి కోసం
మనిషిని మనిషే పొడిచేస్తున్నాడు.
విమర్శలే ఊపిరులు, దూషణలే దినచర్యలు,
చాడీలే పరిపాటిగ మారెను లోకమంతా.

అహంకారపు మాటలే ఆయుధాలుగా,
అహంభావమే ఆభరణముగా,
దుర్భాషలాడే దురహంకారులు పెరిగారు.


కాలం చేతిలో అన్నీ నగ్న సత్యములే.
అప్పుడు తెలుస్తుంది లోకానికి,
ఎవరు దుర్మార్గులో, ఎవరు సన్మార్గులో.

యథార్థవాది ఈ లోకాన మోసపోతాడు,
అయినా నిజమే చివరికి నిలుస్తుంది.
ముసుగులు వేసుకున్న మనుషులు మారాలి,
లేదా కాలమే వారి ముసుగులు తొలగిస్తుంది!

రచన: ఆనగల్లు మునిరత్నం
పూతలపట్టు, చిత్తూరు జిల్లా
చరవాణి: 9963288544

-

## ఓ కవీశ్వరా!



కుళ్ళును కడిగేయ్---
కంపు కాయాల్ని కాల్చివేయ్,
కపటపు కవచాల్ని ఛేదించేయ్,
కలుషిత మనసులను శుద్ధిచేయ్॥

చెడును చెరిపేయ్---
చీకటి చాటున దాగిన దుర్బుద్ధిని,
చెరగని మచ్చలై పెరిగిన పాపాన్ని,
చైతన్య జ్వాలలతో చిదిమివేయ్॥

మలినాన్ని మట్టుబెట్టేయ్---
మనసుల్లో పేరుకున్న మసకలను,
మాటల్లో మొలిచిన మోసపు
ముళ్లను
మానవత్వ వర్షంతో ముంచెత్తేయ్॥

అవినీతిని అంతంచేయ్---
అధికారపు అహంకార జ్వాలలను,
అన్యాయపు అడ్డగోలు దారులను
అక్షర సత్యంతో అణచివేయ్॥


అహంకారాన్నీ అణగకొట్టేయ్---
అధికత్వపు అంధకార గర్జనలను,
అణగారిన వారి ఆర్తనాదాలపై
సమానత్వ అమృతం చల్లివేయ్॥

దౌర్జన్యాలను తుదముట్టించేయ్---
దుర్మార్గపు దండయాత్రలన్నిటినీ,
దీనుల కన్నీటి గాథలన్నిటినీ,
ధర్మధ్వజంతో ధూళిలో కలిపివేయ్॥

మానవత్వమే మంత్రంగా మారనీ,
మమతలే మహోన్నత మార్గమవనీ,
నిజాయితీనే నిత్యదీపమై వెలగనీ,
నూతన సమాజం నవోదయమై విరియనీ॥

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం.

------



## శ్రీ కేశవ స్వామి స్తుతి



(చంపకమాల పద్యం)

శుకములు వేదవాణిగ ప్రసూన సుగంధము
లిచ్చు చుండ వే

డుకనల నీ మహోదధిని డోలికలూగు
జగద్వి ఖుండవై

పికతతి షడ్జ మంబునిల ప్రీతిని గీతిక
లాలపింప కో

రిక నిను గొల్చు భక్తులను ప్రేమను గావవె
దేవ కేశవా!

రచన:
మహేంద్రాడ సింహాచలాచార్య
స్కూల్ అసిస్టెంట్ తెలుగు

(టెక్కలి) శ్రీకాకుళం జిల్లా 9703483648
----



చట్టం సాహితీ లోకం 95814 19999

## మాతృ దేవోభవ

(మే10మాతృ దినోత్సవం సందర్భంగా)



సృష్టికి మూలం అమ్మ
ప్రేమకు రూపం అమ్మ
ఆర్థతకు రూపశిల్పిఅమ్మ

అమ్మ నవ మాసాలు మోసి
కని తన రక్తమే పాలుగా
పోసి పెంచి పెద్దచేసి
కంటి పాపాల కాపాడే
కల్పవల్లి అమ్మ

అమ్మ కేవలం
జన్మనిచ్చేదే కాద
కుటుంబ నిర్మాత
వారసత్వానికి వారధి
అమ్మ సమాజపు
రూపశిల్పిరేపటి
పౌరులను తీర్చిదిద్దే
విశ్వవిద్యాలయం

మంచిని ప్రేమించమని
నిజాన్నే పలకమని
నిజాయితీగా బతకమని
మోసం కుట్రలు వద్దని
అమ్మ తన కథలతో
మన వ్యక్తిత్వాన్ని
తీర్చిదిద్దుతుంది

లోకాన్ని చదవక
ముందే జీవిత సత్యాన్ని
బోధించే మొదటి
గురువు అమ్మ

నిద్రపుచ్చేటపుడు అమ్మ చెప్పే
కథలు కేవలం ఊహలు కాదు
మనం ఎదగడానికి దారి చూపే
దీపాలు మన భావి వ్యక్తిత్వానికి
నాటే బీజాలు మన ఆశయాలకు
ఆవిష్కరణలు

అమ్మ తను కరిగిపోతూ
వెలుగునిచ్చే వెన్నెల
ఆకలిని భరిస్తూ
అమృతాన్ని పంచే
అన్నపూర్ణ అమ్మ

తన సంతాన ఉన్నతికి
కృషి చేసే త్యాగశీలి

ప్రతి అడుగులో వెన్నంటి
ఉండే నీడ అమ్మ
అందుకే అమ్మే మొదటి దైవం
అందుకే అమ్మను
భారతీయ సంస్కృతిలో
మాతృదేవోభవ అంటారు

పిల్లలకు నడక నడత
మాట నైతిక విలువలు
క్రమశిక్షణ ధైర్యం సహనం
సంకల్పం సమయపాలన
సమన్వయ శీలత
జాతీయ భావం దేశభక్తి

పరోపకారంసేవాభావం
క్షమ దయ కరుణ జాలి
ప్రేమ ఆత్మీయత
అనురాగాలను ఉగ్గుపాలతో
రంగరించి పిల్లలకువిలువలు
నేర్పే తొలి గురువు అమ్మ

బాల్యదశలో అమ్మ రంగరించి
పోసే సంస్కారమే వ్యక్తిత్వానికి
సంపద కుటుంబానికి ప్రతిష్ఠ
ఉత్తమ కుటుంబానికి వెన్నెముక

నవ్వు వెనుక బాధను దాచుకొని
కన్నీటిని దిగమింగుతూ
నీప్రగతిని కోరుకునే త్యాగమూర్తి

దేవుడి అన్ని చోట్ల ఉండలేక
తనప్రతినిధిగా అమ్మను సృష్టించి
తన బాధ్యతను పంచుకున్నాడు

కోటి దండాలు పెట్టిన తీరదు
అమ్మ రుణం
జన్మ జన్మకు అమ్మనీడన
ఉండటమే పిల్లల అదృష్టం

మారుతున్న కాలంలో
దైవం లాంటి అమ్మను
భారంగా భావించి
వృద్ధాశ్రమాలకు పంపడం
అవమానం

తల్లిని గౌరవించడం అంటే
వ్యక్తిని గౌరవించడం కాదు
మన దేశ సంస్కృతిని
మన దేశ నాగారకతను
కాపాడుకోవడం

అమ్మలోని శక్తిని ప్రతిభను
సమాజానికి అందించాలి

అమ్మ అంటే త్యాగం
అమ్మ అంటే ఆప్యాయత
అమ్మను ఆధరిద్దాం
అమ్మను ప్రత్యక్ష దైవంగా
ప్రతి రోజు పూజిద్దాం
మన దేశ సంస్కృతిని
జగతిన చాటుదాం

నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771

# భువనేశ్వర్ కుమార్ అరుదైన రికార్డ్



ఐపీఎల్ అంటేనే రికార్డుల అడ్డా. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సీనియర్ పేసర్ భువనేశ్వర్ కుమార్ తన కెరీర్‌లో ఒక మెమరబుల్ మైలురాయిని చేరుకున్నాడు. గురువారం లక్నోలోని ఏకానా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో భువీ బరిలోకి దిగడమే ఒక రికార్డుగా మారింది. ఐపీఎల్ హిస్టరీలో ఇప్పటివరకు ఏ ఫాస్ట్ బౌలర్ కూడా 200 మ్యాచ్‌లు ఆడలేదు. ఆ ఘనత సాధించిన ఫస్ట్ ఇండియన్ పేసర్‌గా భువనేశ్వర్ నిలిచాడు. అంతేకాదు, ఐపీఎల్ లో 200 పైగా వికెట్లు తీసిన ఏకైక ఫాస్ట్ బౌలర్ కూడా అతనే కావడం విశేషం. ఈ అరుదైన రికార్డుపై భువనేశ్వర్ కుమార్ స్పందిస్తూ తన సంతోషాన్ని పంచుకున్నాడు. ఏ మైలురాయి అయినా స్పెషలే అని, కానీ 200 మ్యాచ్‌లు ఆడటం అనేది నిజంగా ఒక బిగ్ అచీవ్‌మెంట్ అని ఆనందం వ్యక్తం చేశాడు. అందుకే చాలా గర్వంగా, హ్యాపీగా ఉందని, ముఖ్యంగా గతేడాది కప్పు గెలిచిన జట్టులో ఉంటూ, ఈ సీజన్ లో కూడా అద్భుతంగా రాణిస్తున్న సమయంలో ఈ రికార్డ్ రావడం ఇంకాస్త స్పెషల్ ఫీలింగ్ ఇస్తోందని పేర్కొన్నాడు. తన కెరీర్‌లో ఎన్నో మధుర జ్ఞాపకాలు ఉన్నాయి. వాటన్నిటిలో ఒకదాన్ని ఎంచుకోవడం కష్టమే కానీ, ఇన్నేళ్ల ప్రయాణంలో తన తొలి వికెట్ మాత్రం ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపాడు. అక్కడి నుండే ఈ జర్నీ మొదలైందని భువీ తన మనసులోని మాటను చెప్పాడు. ప్రస్తుత కాలంలో టీ20 ఫార్మాట్ చాలా వేగంగా మారిపోతోంది. ముఖ్యంగా పవర్‌ప్లేలో బ్యాటర్లు విరుచుకుపడుతున్నారు. దీనిపై భువనేశ్వర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాటర్ల అప్రోచ్ పూర్తిగా మారిపోయిందని, పవర్‌ప్లేలో వాళ్ళు చాలా అగ్రెసివ్‌గా ఆడుతున్నారని విశ్లేషించాడు. ఇలాంటి కండిషన్స్‌లో బౌలర్లు నిరంతరం తమ గేమ్ ను ఇంప్రూవ్ చేసుకోవడం ఒక పెద్ద ఛాలెంజ్ అని, కానీ తాను మాత్రం ఎప్పుడూ తన బేసిక్స్‌ను బలంగా ఉంచుకోవడానికే ట్రై చేస్తానని, అదే తనను ఇన్ని ఏళ్లుగా సక్సెస్ ఫుల్‌గా ముందుకు నడిపిస్తోందని వివరించాడు. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే భువనేశ్వర్ ఈ మ్యాచ్‌లో వికెట్ తీయలేక పోయాడు. నాలుగు ఓవర్లలో 34 పరుగులు ఇచ్చాడు. మరోవైపు లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ ఇంజూరీ సమస్యలతో సతమతమవుతోంది. జోష్ ఇంగ్లిస్, మొహ్సిన్ ఖాన్, ఆవేష్ ఖాన్ వంటి కీలక ప్లేయర్లు ఈ మ్యాచ్‌కు దూరం కావడంతో అర్షిన్ కులకర్ణి, మయాంక్ యాదవ్, షాబాజ్ అహ్మద్ టీమ్ లోకి వచ్చారు.

భారత క్రికెట్ లో భువనేశ్వర్ కుమార్ ఒక సైలెంట్ వారియర్ లాంటివాడని, ఎన్ని కొత్త టెక్నాలజీలు వచ్చినా, ఎంతమంది కొత్త బౌలర్లు వచ్చినా భువీ తన స్వింగ్ తో బ్యాటర్లను వణికించగలడని విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు. 200 మ్యాచ్‌ల ఈ మైలురాయి అతని హార్డ్ వర్క్ కు నిదర్శనమని గుర్తు చేస్తున్నారు.

# టీమిండియాలోకి వైభవ్ ఎంట్రీ ఖాయం..

భారత క్రికెట్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా, ఏ నోట విన్నా ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరే వినిపిస్తోంది. ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతూ పరుగుల వరద పారిస్తున్న ఈ టీనేజ్ సెన్సేషన్ గురించి టీమిండియా వెటరన్ బ్యాటర్ ఛతేశ్వర్ పుజారా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైభవ్ కేవలం టీ20లకే పరిమితం కాకుండా టెస్టు క్రికెట్ కూడా ఆడాలని, అప్పుడే ఒక ఆటగాడిగా పరిపూర్ణత వస్తుందని పుజారా అభిప్రాయపడ్డారు. కేవలం 15 ఏళ్ల వయసులోనే ఐపీఎల్ వంటి అతిపెద్ద లీగ్‌లో వైభవ్ సూర్యవంశీ అదరగొడుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్.. ప్రస్తుత సీజన్‌లో ఆ జట్టు తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇప్పటివరకు 10 ఇన్నింగ్స్‌ల్లో ఏకంగా 404 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన విధ్వంసకర బ్యాటింగ్‌తో భవిష్యత్తు టీమ్ ఇండియా స్టార్‌గా అవతరించాడు. వైభవ్ పెర్ఫార్మెన్స్ చూసి అతడిని వెంటనే టీమిండియా టీ20 జట్టులోకి తీసుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. అయితే పుజారా మాత్రం వైభవ్ టెస్టు క్రికెట్ ఆడాలని కోరుకుంటున్నారు. "వైభవ్ టీ20ల్లో అద్భుతంగా ఆడుతున్నాడు, అతడికి త్వరలోనే టీమిండియా పిలుపు వస్తుంది. కానీ టెస్టు క్రికెట్ అనేది ప్రతి యువ ఆటగాడి మనసులో ఉండాలి. ఒక ఆటగాడికి గౌరవం, పట్టుదల, టెక్నిక్ అనేవి టెస్టుల నుంచే వస్తాయి. సామర్థ్యం ఉంటే వైభవ్ కచ్చితంగా టెస్టుల్లో కూడా రాణించాలి" అని పుజారా పేర్కొన్నారు. టెస్టు క్రికెట్ గొప్పదే అయినప్పటికీ.. వైట్ బాల్ (పరిమిత ఓవర్ల) నిపుణులకు కూడా తమదైన ప్రాముఖ్యత ఉంటుందని పుజారా చెప్పారు. శ్రేయస్ అయ్యర్, వైభవ్ వంటి ఆటగాళ్లను వారి బలాబలాలకు అనుగుణంగా వాడుకోవాలని సూచించారు. వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు ఆటగాళ్లను ఎంపిక చేసే విధానాన్ని ఆయన సమర్థించారు. దీనివల్ల ఆటగాళ్లపై ఒత్తిడి తగ్గడమే కాకుండా, ఆయా ఫార్మాట్లలో జట్టు మరింత బలంగా తయారవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. జియోస్టార్ సిటివి హిందీ ఫీడ్ నిపుణుడిగా తన కొత్త పాత్ర గురించి కూడా పుజారా ముచ్చటించారు. టీవీలో మ్యాచ్ విశ్లేషణ చేయడం ద్వారా అభిమానులకు ఆటలోని లోటుపాట్లను వివరించవచ్చని ఆయన చెప్పారు. ఆటగాడిగా తనకున్న అనుభవం ద్వారా ఫీల్డ్‌లో జరిగే పరిస్థితులు, టెక్నిక్, బౌలింగ్ వ్యూహాలను విడమర్చి చెప్పడం వల్ల కుర్రాళ్లకు కూడా ఆటపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఒక ఆటగాడు ఒక షాట్‌ను ఎలా ఆడాడు లేదా బౌలర్ ఏ యాంగిల్ వాడుతున్నాడు వంటి విషయాలు ప్రేక్షకులకు తెలియజేయడం తనకు సంతోషంగా ఉందన్నారు.

..............



# టీమిండియా టీ20 జట్టులో నాయకత్వ మార్పు!?

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జాతీయ టీ20 జట్టులో కీలక నాయకత్వ మార్పుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో 2026 టీ20 ప్రపంచకప్ టైటిల్ టీమ్‌ఇండియా గెలిచినా.. తాజాగా ఐపీఎల్‌లో తాను ఫామ్ కోల్పోవడం వల్ల అతడ్ని ఆ బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ సీనియర్ ఆటగాడు ఇటీవల బ్యాటింగ్‌లో విఫలమవుతుండటంతో సెలక్షన్ కమిటీ ఆందోళన చెందుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. జాతీయ మీడియా నివేదిక ప్రకారం.. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, సూర్యకుమార్ ఇటీవల పరుగులు చేయకపోవడంతో అతడ్ని పక్కకి పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం అందుతోంది. అతడి స్థానంలో టీ20 జట్టుకు కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయాలని బీసీసీఐ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ 2026 తర్వాత జరిగే ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు అతడిని కెప్టెన్‌గా చేసే అవకాశం కూడా ఉంది. మరోవైపు సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్‌గా అద్భుతమైన రికార్డు ఉన్నప్పటికీ.. వ్యక్తిగత ప్రదర్శన క్షీణించింది. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున పది మ్యాచ్‌లలో అతను కేవలం 195 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అదే విధంగా ఈ టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ మణికట్టు సమస్యతో బాధపడుతున్నట్లు.. అసౌకర్యంగా బ్యాటింగ్ చేస్తున్నట్లు నివేదికలు తెలిపాయి. ఈ క్రమంలో శ్రేయస్ అయ్యర్ ఫామ్‌లో ఉండడం సహా కెప్టెన్‌గానూ రాణిస్తుండడం వల్ల అతడ్ని టీ20 జట్టులోకి తీసుకొనే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పంజాబ్ కింగ్స్ ఆడిన తొలి ఏడు మ్యాచ్‌లలో ఆరు విజయాలు సాధించడంలో జట్టుకు నాయకత్వం వహించి, తొమ్మిది ఇన్నింగ్స్‌లలో 333 పరుగులు సాధించాడు. అయితే ఈసారి టీ20 జట్టులోకి కొత్తదనాన్ని తీసుకురావాలని సెలెక్టర్లు చూస్తున్న తరుణంలో, అయ్యర్ నాయకత్వ లక్షణాలు, ఇటీవలి నిలకడ అతడిని ఆ పదవికి ప్రధాన పోటీదారుగా నిలిపాయని సమాచారం. కానీ, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి టీమ్‌ఇండియా ఒక్క టీ20ఐ సిరీస్‌లో కూడా ఓడిపోకపోవడం ఒక ఆసక్తికరమైన పరిస్థితిగా మిగిలిపోయింది. అయితే, ఇప్పుడు కేవలం బ్యాటర్‌గా అతని స్థానమే పరిశీలనలో ఉంది. మరోవైపు, శ్రేయస్ అయ్యర్ డిసెంబర్ 2023 నుండి ఏ టీ20 మ్యాచ్‌లోనూ ఆడలేదు. ఈ భారీ మార్పు రాబోయే 2028 ఒలింపిక్ క్రీడలపై ప్రభావం ఉంటుందని బీసీసీఐ సెలెక్షన్ టీమ్ భావిస్తుంది.

.................



## లక్నోపై చెన్నై ఘనవిజయం.. ప్లేఆఫ్స్ రేసు నుండి LSG నిష్క్రమణ



ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ఆదివారం జరిగిన కీలక పోరులో చెన్నై సూపర్ కింగ్స్ అద్భుత విజయాన్ని అందుకుంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో గెలుపొంది తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ ఓటమితో లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించింది.

**ఊర్విల్ పటేల్ విధ్వంసం.. గైక్వాడ్ సమయోచితం**

తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 203 పరుగుల భారీ స్కోరు సాధించింది. అనంతరం లక్ష్య ఛేదనలో దిగిన చెన్నైకి ఊర్విల్ పటేల్ కళ్లు చెదిరే ఆరంభాన్ని ఇచ్చాడు. కేవలం 23 బంతుల్లోనే 65 పరుగులు చేసి లక్నో బౌలర్లను చిత్తు చేశాడు. మరోవైపు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 28 బంతుల్లో 42 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు.

మధ్యలో వికెట్లు పడి ఉత్కంఠ రేపినప్పటికీ, శివమ్ దూబే, ప్రశాంత్ వీర్ అద్భుతమైన సమన్వయంతో ఆడి చెన్నైని విజయ తీరాలకు చేర్చారు. వీరిద్దరి బాధ్యతాయుతమైన ఆట తీరుతో చెన్నై మరో 5 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని చేరుకుంది.

-----

Edited, Published and Owned by Baddala LaKshmi Narayana, and Printed at BADDAL Publications, #B.No.28/07, R.G.K. Apartments, Bellary Road, Kurnool - 518 003. A.P.
Editor Baddala Lakshmi Narayana, Redg. No. APTEL/2011/40367. chattamnews@gmail.com. baddalpublications@gmail.com. Cell: 916000 3999 / 4999 / 5999